RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 162 మంగళవారం, అక్టోబర్ 14 2025, పేజీలు - 8 వెల : 3/-




# సంక్షేమ హాస్టళ్లపై ముఖ్యమంత్రి రేవంత్ కీలక సూచనలు

హైదరాబాద్, అక్టోబర్ 13: సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం ముగిసింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ విభా గాల పనితీరు, పథకాల అమలుపై ఈ సమావే శంలో చర్చించారు. రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. పూర్తిస్థాయి డేటాతో సం క్షేమ హాస్టళ్ల వ్యవస్థలో అకౌంటబిలిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పూర్తిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలన్నారు. విద్యార్థులకు అందించే భోజనం క్వాలిటీ చెక్‌కు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని.. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు వారికి చేరుతున్నాయో లేదో ధ్రువీకరించాలని తెలిపారు. మౌలిక వసతులకు సంబంధించి ప్రతీ హాస్టల్‌లో పరిస్థితులపై పూర్తిస్థాయి డేటా ను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని.. ఇందుకు అవసరమైన



టెక్నాలజీని ఉపయోగించుకోవాల ని సూచనలు చేశారు సీఎం. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరి ంచాలన్నారు. ఇందుకు సంబంధించి ఏరియల వారీగా హాస్టళ్లను సమీపంలో ఉన్న మెడికల్ కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌తో లింక్ చేయాలని ఆదేశించారు. తరచూ హాస్టళ్లను సందర్శించి హెల్త్ చెకప్స్ చేసేలా చూడాల న్నారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు సంబం ధించి. ప్రతీ నెలా గ్రీన్ ఛానల్‌లో నిధులు అందించేందుకు యాక్షన్ ప్లాన్ రూపొంది ంచాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.కాగా. వివిధ సంక్షేమ విభా గాల ఉన్నతాధికా రులతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (సోమవారం) సమీక్ష నిర్వహించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# బీసీ రిజర్వేషన్‌లపై వీలైనంత త్వరలో సుప్రీంకోర్టుకు

ఢిల్లీ : బీసీ రిజర్వేషన్ల అమలుపై హైకోర్టులో చుక్కెదురు కావడంతో.. ఈ అంశంపై వీలైనంత త్వరలో సుప్రీంకోర్టుకు వెళ్లనున్నట్లు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. తాను పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గేను కలిసి మాట్లాడానని, ఇటీవల అనారోగ్యానికి గురైన ఆయన ఇప్పుడు సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నారని గౌడ్ చెప్పారు. రాష్ట్రంలోని తాజా పరిణామాలను ఖర్గేకు వివరి ంచినట్లు మహేశ్ గౌడ్ తెలిపారు. బీసీల రిజర్వే షన్‌ల పెంపునకు సంబంధించి హైకోర్టులో జరిగిన వ్యవహారాన్ని ఆయన దృష్టికి తీసుకె ళ్లినట్లు చెప్పారు. సుప్రీంకోర్టులో అప్పీల్ చేయా లనుకుంటున్న విషయాన్ని కూడా ఖర్గేకు తెలిఎ ి నట్లు వెల్లడించారు. వీలైనంత త్వరలో బీసీ రిజర్వేషన్ల విషయంలోసుప్రీంకోర్టులో పిటిషన్ ఫైల్ చేస్తామన్నారు. సుప్రీంకోర్టుకు వెళ్లే అం శంపై



ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఇతర ముఖ్య నేతల జూమ్ సమావేశం జరిగి ందని పీసీసీ చీఫ్ తెలిపారు. ప్రభుత్వం వేసే పిటిషన్‌కు కాంగ్రెస్ పార్టీలోని నాయకులు కూడా ఇన్వాల్వ్ అవుతారని అన్నారు. కాంగ్రెస్ నాయకుల మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని, అదో చిన్న కమ్యూనికేషన్ సమస్య అని, తమదంతా ఒక కుటుంబమని, కూర్చుని పరిష్కరించుకుంటామని చెప్పారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో రేవంత్‌కు సురుకు తగలాలి

హైదరాబాద్ :ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తా మని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హామీలు ఇచ్చిందని. 700 రోజులు దాటినా వాటిని అమలు చేయడం లేదని.. అందుకే అం దుకే రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సురుకు తగ లాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక చాలా ముఖ్య మైన ఎన్నిక అని..యావత్ తెలంగాణ ప్రజలు జూబ్లీహిల్స్ వైపు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ చిత్తు చిత్తుగా ఓడితే రేవంత్ రెడ్డికి కను విప్పు కలుగుతుందని రాష్ట్ర ప్రజలు చూస్తు న్నారన్నారు. లేకుంటే ఆరు గ్యారెంటీలు ఎగ్గొట్టినా, హామీలు అమలు చేయకపోయినా, హైడ్రా పేరిట పేదల ఇండ్లు కూల్చినా నాకే ఓటు వేశారని రేవంత్ అంటాడని చెప్పారు. ఉద్యోగాలు రావాలన్నా.. పింఛన్లు రావాలన్నా, పథకాలు అమలు కావాలన్నా, హైడ్రా ఆగాలన్నా బీఆర్ఎస్ పార్టీ గెలవాలి, మాగంటి సునీతా గెలవాలన్నారు.రెండేళ్లలో అవినీతి రాష్ట్రంగా చేసిండు. రెండేళ్లలో రేవంతు రెడ్డి రాష్ట్రాన్ని అవినీతిమయంగా చేసిండని.. కేసీఆర్ ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దితే, అత్యంత అవినీతి రాష్ట్రంగా తయారు చేసిండని మండిపడ్డారు. బిల్డింగ్ పర్మిషన్‌కు స్క్వేర్ ఫీట్‌కు రూ.75, ఫైనాన్స్ బిల్లు క్లియర్ కావాలంటే 12శాతం



కమిషన్ ఇవ్వాలట అంటూ ఆరోపించారు. ఇకు జాగ, భూముల సమస్యలు పరిష్కారం కావాల ంటే 40 శాతం భూములు రాసివ్వాలట.. మొత్తం పర్సెంటేజీలు డిసైడ్ చేసిండని ధ్వజమెత్తారు. ఒకప్పుడు తెలంగాణ అంటే పెట్టుబడులకు స్వర్గధామమని.. తెలంగాణ ఏ పథకం ప్రారంభిస్తే దేశం మొత్తం ఆ పథకం ప్రారంభించేదని.. తెలంగాణ అనుసరిస్తే, దేశం ఆచరించేదన్నారు. ఒక రాష్ట్రం ఎట్ల ఉండాలో కేసీఆర్ తయారు చేస్తే, రాష్ట్రం, సీఎం ఎట్ల ఉండగూడదో రేవంతు తయారు చేసిండని విమర్శించారు. ఆరు నెలలుగా బస్తీ దవాఖానల వైద్య సిబ్బంది జీతాలు చెల్లించడం లేదు, మందులు లేవన్నారు. వాళ్లకు జీతాలు ఇవ్వకుండా మీకు వైద్య సేవలు అందకుండా రేవంత్ రెడ్డి చేస్తున్నాడని ధ్వజమెత్తారు. బస్తీ దవాఖానలు చూస్తే కేసీఆర్ గుర్తుకు వస్తారు, కాబట్టి బస్తీ దవాఖానల ఉనికి లేకుండా చేస్తున్నడని.. నీళ్ల బిల్లులు అధికంగా వసూలు చేస్తున్నారన్నారు. కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నపుడు 20వేల లీటర్ల వరకు బిల్లులు లేవని.. రేవంతు వచ్చిండు బిల్లులు వసూలు చేస్తున్నారన్నారు.

# ఇందిరమ్మ రాజ్యమంటే ఇల్లు కూలగొట్టడమా

హైదరాబాద్ :ఇందిరమ్మ రాజ్యమంటే ఇల్లు కూలగొట్టడమా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. రహమత్‌నగర్ ఎస్‌పీఆర్ హిల్స్ గ్రౌండ్‌లో జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో హైదరాబాద్‌లో ఒక్క సీటు ఇవ్వకుండా కేసీఆర్‌కు అండగా నిలిచారన్నారు. కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు మోసపోయింద్రు అన్నారు. ఎంతో మంది నిరుపేద, గరీబోళ్లను రోడ్లపైకి కాంగ్రెస్ ప్రభుత్వం చేర్చిందని.. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు కళ్లు బైర్లు కమ్మేలా కొడితేనే 6 గ్యారంటీలు వస్తాయన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ఏమీ ఇవ్వకున్నా గెలిచామని.. నాకే వేస్తున్నారని రేవంత్ అనుకుంటాడన్నారు. నెల రోజులు గట్టిగా కొట్లాడుదామని.. గలీజ్ మాటలు మాట్లాడే ముఖ్యమంత్రిని ఎక్కడా చూడలేదన్నారు. నీ గుడ్లు పీకి గోటీలాడుతా.. పేగులు తీసి మెడలో వేసుకుంటానంటాడని విమర్శించారు.హామీలపై ప్రశ్నిస్తే లంకెబిందెలు ఉంటాయనుకున్నానని అంటాడని.. లంకెబిందెల కోసం ఎవరు తిరుగుతారో మీకు తెలుసునన్నారు. ఎన్నడూ ఇంత దివాళాకోరు మాటలు ఏ ముఖ్యమంత్రీ మాట్లాడలేదని.. అప్పు కోసం వెళితే దొంగలెక్క చూస్తున్నారని అంటున్నాడని.. అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని చెబుతున్నాడన్నాడని విమర్శించారు. పోయినసారి అజారుద్దీన్ పోటీ చేశారని.. టికెట్ అడుగుతారని ఎమ్మెల్సీ ఇచ్చి.. కోర్టులో నిలబడదని తెలిసీ షేక్‌పేట్ వద్ద ఖబ్రస్థాన్‌కు జాగా ఇచ్చారని విమర్శించారు.



జూబ్లీహిల్స్‌లో కొట్టే దెబ్బకు ఢిల్లీలో అధిష్టానం అదిరిపడాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ ఉన్నప్పుడు నల్లా బిల్లులు రాలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం ముక్కుపిండి బిల్లులు వసూలు చేస్తున్నారని అంటున్నారని.. ఒకే ఇంటిలో 43 దొంగ ఓట్లు రాయించింద్రు.. మొత్తం కలిపి వేల సంఖ్యలో దొంగ ఓట్లు నమోదు చేయించింద్రని మండిపడ్డారు. నెల రోజులపాటుఇంటింటికీ బాకీ కార్డు పట్టుకుని వెళ్లాలని.. దొంగ ఓట్లు పడకుండా అందరినీ ఓట్లు వేసేలా ప్రోత్సహించాలని కోరారు. రాబోవు నెల రోజులపాటు కాంగ్రెస్‌పై వ్యతిరేకత పూర్తిస్థాయిలో.. ఓట్ల రూపంలో పడాలని అన్నారు.

# తెలంగాణలో మూడురోజులు వర్షాలు



హైదరాబాద్ : తెలంగాణలో మూడురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బిహార్, జార?ండ్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, ఒడిశా, తెలంగాణలోని పలు ప్రాంతాల నుంచి నైరుతి రుతుపవనాల తిరోగమనం కొనసాగుతుందని వాతావరణశాఖ తెలిపింది. నైరుతి బంగాళాఖాతం, దక్షిణ తమిళనాడు తీరం మీదుగా ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉందని పేర్కొంది. ఉత్తర తమిళనాడు తీరం, నైరుతి బంగాళాఖాతంలో సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఉపరితల ఆవర్తనం నైరుతి బంగాళాఖాతం, దాన్ని ఆనుకొని ఉన్న దక్షిణ తమిళనాడు తీరం మీదుగా ఉన్న ఉపరితల ఆవర్తనంతో కలిసిపోందని పేర్కొంది

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు మోగిన నగారా



హైదరాబాద్ : జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఇందుకు సంబంధించిన ఎన్నిల షెడ్యూల్‌ను సోమవారం ఎన్నికల సంఘం విడుదల చేసింది.ఈ ఎన్నికక కోసం నేటి నుంచి ఈ నెల 21వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 22న నామినేషన్ల పరిశీలన, ఈ నెల 24 వరకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగనుంది.ఇక ఈ ఉప ఎన్నికకు నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా నవంబర్ 14వ తేదీన ఎన్నికల ఫలితాలువెలువడనున్నాయి.జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో ఆ సీటు ఖాళీ అయింది. ఇప్పుడు ఈ సీటు కోసం మూడు ప్రధాన పార్టీలు పోటీని తీవ్రతరం చేశాయి. బీఆర్ఎస్ సానుభూతితో ఆలోచించి ఓట్లు వేయమని అడుగుతుంటే.. కాంగ్రెస్ మాత్రం అధికారంలో ఉన్నాం కాబట్టి అభివృద్ధి కోసం ఓటువేయాలంటోంది. బీజేపీ కూడా ఈరోజో రేపో అభ్యర్థిని ప్రకటించే ఆలోచనలో ఉంది.మరోవైపు అధినేత అసద్ దీనిపై స్పందించారు. ఈ ఉప ఎన్నిక విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. అయితే రేవంత్ తనకు మంచి సంబంధాలు ఉన్నాయనీ, అంతమాత్రాన, సైద్ధాంతికంగా తాము రాజీపడలేదన్నారు అసద్.


# ఫిర్యాదుల అంశం స్పందించిన మంత్రి పొంగులేటి



ములుగు, అక్టోబరు 13 : తన మీద సహచర మంత్రులు ఫిర్యాదు చేశారని నమ్మడం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్ పేర్కొన్నారు. తాను అంటే ఏంటో అందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. రూ.70 కోట్ల కాంట్రాక్టు కోసం తాపత్రయ పడే అంత అవసరం తనకు లేదని స్పష్టం చేశారు. మేడారం ఆలయ మాస్టర్ ప్లాన్‌కి అనుగుణంగా రూ.211 కోట్ల నిధులని తమ ప్రభుత్వం కేటాయించిందని గుర్తుచేశారు. ఇవాళ(సోమవారం) ములుగులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.మంత్రులు తన మీద ఫిర్యాదు చేయడానికి అసలు ఏమి ఉందని ప్రశ్నించారు. మంత్రులు సీతక్క కొండా సురేఖ ఇద్దరూ సమ్మక్క – సారక్కలాగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. భక్తుల భద్రత, రక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఆధునికీకరణ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. 90 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని తెలిపారు. మేడారం ఆలయ రాతి కట్టడాలకు కావాల్సిన గ్రానైట్‌ని పొరుగు రాష్ట్రాల నుంచి తెప్పిస్తున్నామని వివరించారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.శాశ్వత ప్రతిపాదికన పనులు చేస్తున్నామని తెలిపారు. ఆదివాసీల ఆచార సంప్రదాయాలకు విఘాతం కలుగకుండా నిర్మాణాలు చేపట్టబోతున్నామని స్పష్టం చేశారు. గత మేడారం జాతరకు కోటిమంది భక్తులు హాజరయ్యారని తెలిపారు. ఈసారి మేడారం జాతరకు భక్తుల సంఖ్య డబుల్ అవుతుందని.. ఇందుకు అనుగుణంగా అంచనాలు వేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# రైతులను మరిస్తే త్యాగాన్ని మరిచినట్టే

అమరావతి, అక్టోబర్ 13: అమరావతిలో సీఆర్డీయే కార్యాలయాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ. రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి రాజధాని లేకుండా రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాజధాని ఎక్కడ పెట్టాలో నిర్ణయించడానికి నాడు కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కమిటీ వేసిందని తెలిపారు. రాజధాని ఎక్కడ పెట్టాలనే అంశాన్ని కూడా చెప్పకుండా విభజన చేశారని.. రాజధాని కోసం జాగా కూడా



లేని పరిస్థితుల్లో రాష్ట్ర విభజన చేశారని అన్నారు. రాజధాని విషయంలో నాటి యూపీఏ ప్రభుత్వం లేనిపోని పంచాయితీ పెట్టిందని విమర్శించారు.రాష్ట్రం మధ్యలో రాజధాని పెడితే అందరికీ బాగుంటుందని ఇక్కడ ఏర్పాటు చేశామని చెప్పారు. బెస్ట్ రాజధాని నిర్మిస్తున్నామని. గ్రీన్ ఫీల్డ్ రాజధాని నిర్మిస్తున్నామని వెల్లడించారు. రాజధాని నిర్మాణానికి భూమి కావాలని. ప్రణాళికలకు అనుగుణంగా రాజధాని నిర్మించగలరా అని అనుమానపడ్డారని అన్నారు. సైబరాబాద్ నిర్మించిన అనుభవంతో అమరావతి నిర్మాణం ప్రారంభించామని.. భూమి కోసం ఎదురు చూస్తున్న సమయంలో అమరావతి రైతులు తనకు దారి చూపారని సీఎం వెల్లడించారు.రైతులు ఐదు సంవత్సరాలు ఇబ్బందులు పడ్డారని.. రాజధాని వేశ్యల ప్రాంతమని మాట్లాడారని.. ఎడారి, స్మశానం అన్నారని మండిపడ్డారు. ఇంత మంచి ప్రాంతం ఎక్కడా ఉండదన్నారు. 30, 40 లక్షల ఎకరాలు సాగు చేసే నది కృష్ణా నది అని.. ప్రపంచంలో ఎక్కడా లేని సిటీ అమరావతి అని తెలిపారు. ఇక్కడ గ్రీనరీ అద్భుతంగా వస్తుందని.. ఇక్కడ బ్లూ , గ్రీన్ సిటీగా అమరావతి ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.'గతంలో జరిగిన తప్పుకు మీరు, నేను, రాష్ట్ర ప్రజలు ఎంత అనుభవించారో చూశారు. ఇకపై ఎన్‌డీఏ ప్రభుత్వం శాశ్వతంగా ఉండాలి. అమరావతి కన్నా విశాఖ ముందుకు వెళుతోంది. అమరావతికి శంకుస్థాపన సమయంలో పవిత్ర ప్రాంతాల నుంచి మట్టి నీరు తెచ్చారు. పార్లమెంట్ మట్టి, యమునా నది నీటిని ప్రధాని తెచ్చారు. అందుకే అమరావతి నిలిచింది. రైతులను నేను మరిచిపోను.. మరిచిపోతే త్యాగాన్ని మరిచిపోయినట్టే' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు

# ప్రభుత్వ స్థలాలు ప్రజల సొత్తు పరిరక్షణకు

**- హైడ్రాకూ ఫీర్యాదు చేసినా కార్పొరేటర్ శిరీషా సోమశేఖర్ రెడ్డి**



**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్:** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం లోని జైజవన్ నాగర్ పరిధిలోని 376 సర్వే నంబర్ లోని 12గుంట ల భూమి ఆక్రమించి డూప్లెక్స్ ఇండ్లు నిర్మాణం చేశారు. వీటి పై శనివారం కప్రా మండల తహసిల్దార్ సుచరిత విచారణ చేపట్టి ప్రత్యక్షంగా పర్యవేక్షించి విలేజ్ మ్యాప్ ప్రకారం 376/సర్వే నంబర్ లో 12గంటల భూమీ ఆక్రమించి ఇండ్లు నిర్మాణం చేసినట్టు విచారణ లో తేలింది.ఆదివారం ఫెన్సింగ్ వేసి ప్రభుత్వం అధీనం లోకి తీసుకోవడం జరుగుతుంది అని తహసిల్దార్ సుచరిత తెలిపారు. కార్పోరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు ప్రజల సొత్తు వాటిని ఎవరూ ఆక్రమించినా ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది అని అన్నారు. ఇక్కడా డూప్లెక్స్ ఇండ్లు నిర్మాణం చేస్తున్ననటువంటి వాటికి ఏలాంటి పరిమిషన్స్ లేకున్నా వారికి ఎంక్రోచ్ నోటీస్ ఇవ్వడం జరిగింది.7రోజులలో సమాధానం వచ్చినా తరువాత అధికారికంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని కార్పొరేటర్ శిరీషా సోమశేఖర్ రెడ్డి తెలిపారు.కబ్జాదారులపై ప్రభుత్వం కఠిన ంగా వ్యవహరించాలని, వారి వెనకాల ఎంతటి వారు ఉన్నా వెనక్కి తగ్గకుండా,స్థలం కబ్జా నుండీ స్వాధీనం చేసుకుని ప్రజా ప్రయోజనార్థం ఉపయోగించాలని కార్పొరేటర్ శిరీషా సోమశేఖర్ రెడ్డి అన్నారు.

# పరమేశ్వరునికి అత్యంత ప్రీతికరమైన నక్షత్రం ఆరుద్ర నక్షత్రం లోక కళ్యాణం కొరకై



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట అర్చక పురోహితక సంఘం వారిచే ఏర్పాటు చేసినటువంటి ఆరుద్ర మహాన్యస్య పూర్వ శతా రుద్రాభిషేకం కార్యక్రమం లో పాల్గొన్నటువంటి శ్రీశ్రీశ్రీ 108 వీరా శేఖర్ చార్య ధనసిరి అప్పగారికి, జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శిని ఘనంగా సన్మానించిన సదాశివపేట ఎడ్ల బజార్ వీరశైవ లింగాయత్ సమాజ అధ్యక్షులు గందిగా రాజు,కార్యనిర్వహక అధ్యక్షులు అన్మిశెట్టి జయప్రకాశ్, కోశాధికారి అమరాధి రాచన్న, జిల్లా ఉపాధ్యక్షులు వీర మహేందర్ అడ్వకేట్, సమాజ సభ్యులు రాచప్ప, రమేష్, రవి సురేష్ విశ్వనాథ్,ప్రవీణ్,లోకేష్,మల్లేశంవైద్యనాథ్, సమాజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**సంగారెడ్డి జిల్లాసదశివాపేట పట్టణంలోని బసవేశ్వర మందిర ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి పల్స్ పోలియో కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు గందిగా రాజు, కార్యనిర్వాహక అధ్యక్షులు అనిమిశెట్టి జయప్రకాశ్, కిరణ్, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# సీఎం సతిమణి అనుమల గీత రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలసినా. కాంగ్రెస్ యువజన నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్

**- చర్లపల్లి లో భూ అక్రమాలు, పలు సమస్యలపై అనుమల గీతారెడ్డితో వివరించారు**



**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కాప్రా మండలం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి సతీమణి యనమల గీతారెడ్డిని కలిసి తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్ గత కొంతకాలంగా చెర్లపల్లి గ్రామంలో భూములు మరియు అక్రమ నిర్మాణాలపై వరుస ఫిర్యాదులు చేయడంతో ఈ విషయంపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి దృష్టికి తీసుకుపోవాలని సమయం కోరడం జరిగింది.ఆయన సతీమణి ఎనమల గీతారెడ్డి ని కలిసి అనేక అంశాలపై చర్చించడం జరిగింది . సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బూడిద ప్రేమ్ కుమార్ గౌడ్ కోరారు .కొంతమంది రాజకీయ ప్రోత్బలంతోనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని జోరుగా ప్రచారం సాగుతుంది. రాష్ట్ర ప్రభుత్వానికి , చెడ్డ పేరు రాకుండా వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా మనవి చేయడం జరిగింది . ఈ కార్యక్రమం పాల్గొన్న ఎన్ఎస్ఈఐ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ , సాయి , మహేంద్ర,అజర్ పాల్గొన్నారు .

# ప్లాస్టిక్ వాడకంపై వ్యాపారస్తులకు అవగాహన కల్పించిన మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్

**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** ప్లాస్టిక్ వాడితే జరిగే అనర్థాల గురించి శంకర్ పల్లి మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్, సిబ్బంది సోమవారం చిరు వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేదించబడిందని అలాంటి ప్లాస్టిక్ కవర్లను వాడ రాదని తెలిపారు. వాడితే జరిమానా విధించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే రోడ్డుకు అడ్డంగా తమ వస్తువులను పెట్టి వ్యాపారం చేయకూడదని సూచించారు. అలా చేస్తే ట్రాఫిక్ ఇబ్బందులు ఉంటాయని అన్నారు. ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా రోడ్డుపై వ్యాపారాలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ బి.



ఆనంద్, వాదు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నాగారం లో సమాచార హక్కు వార్షికోత్సవాల నిర్వహణ సమాచార హక్కూ సామాన్యుడి ఆయుధం కమిషనర్ భాస్కర్ రెడ్డి




**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని మారుతి గార్డెన్ ప్రాంగణంలో సోమవారం రోజున సమాచార హక్కు చట్టానికి సంబంధించి వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి పలువురు అధికారులు, ఉద్యోగులు, పట్టణ ప్రజలు హాజరయ్యారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ "సమాచార హక్కు చట్టం అనేది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే శక్తివంతమైన సాధనం. ప్రభుత్వ కార్యక్రమాలు, పాలనపై ప్రజలకు పూర్తి సమాచారం అందించే అవకాశం ఈ చట్టం ద్వారా లభిస్తోంది. పారదర్శక పాలనను సాధించేందుకు ప్రతి పౌరుడు ఈ హక్కును వినియోగించుకోవాలి," అని ఆయన తెలిపారు.అనంతరం అధికారుల మధ్య చర్చా వేదిక ఏర్పాటు చేయగా, ప్రజల్లో సమాచార హక్కు చైతన్యాన్ని పెంపొందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పౌరులతో ప్రత్యక్షంగా చర్చించి, వారి సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ మేనేజర్ నారాయణ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్, రెవెన్యూ ఆఫీసర్ బి. నాగేశ్వర రావు, బి. సురేష్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయి రాజ్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఎ. బాబు, ఎంవిరాన్మెంటల్ ఇంజనీర్ బి. శ్రవణ్ కుమార్, సి సి ఆర్. నిఖిలేశ్వర్, అన్ని వార్డుల వార్డు అధికా రులు, కార్యాలయ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా సమాచార హక్కు చట్టంపై పాంప్లె ట్లు పంపిణీ చేయడంతో పాటు, హెల్ప్లైన్ నంబర్లు, అప్లికేషన్ ప్రక్రియలపై ప్రజలకు అవగాహన కల్పించబడింది.కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా ముగిసిందని కమిషనర్ తెలిపారు.

# పల్స్ పోలియోను విజయవంతం చేసి పోలియో వ్యాధిని నిర్మూలిద్దాం







**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేటతారా ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్-ఎస్ విభాగాలు 2,3 మరియు 4 ల వాలంటీర్లు ఈరోజు సంగారెడ్డి పట్టణంలోని వివిధ కూడళ్లలో ఉండి జిల్లా వైద్య ఆరోగ్య సంస్థ సహకారముతో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని ఐదు సంవత్సరాల లోపు బాల బాలికలకు పోలియో చుక్కలను వేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు.జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఐదు సంవత్సరాల లోపు బాల బాలికలకు పోలియో చుక్కలను వేసి పోలియో వ్యాధిని దేశము నుండి పారదోలదామని ప్రిన్సిపల్ తెలిపినారు.కళాశాలకు చెందిన 60 మందికి పైగా వాలంటీర్లు సంగారెడ్డి పట్టణంలో ఐదు సంవత్సరాల లోపు బాల బాలికలకు పోలియో చుక్కలను వేసి పోలియో వ్యాధి నివారణలో భాగస్వాములు అవుతున్నారని తెలిపినారు .పోలియో వ్యాధిపై ప్రజలలో అవగాహన కల్పించి వారిని చైతన్యపరిచి జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతము చేయవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని, అప్పుడే దేశము నుండి పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి సాధ్యమవుతుందని తెలిపినారు. విద్యతో పాటు సామాజిక కార్యక్రమాలలో విద్యార్థులను పాల్గొనేటట్లు చేసి వారిలో సామాజిక స్ప ృహను పెంపొందించుటకు వివిధ కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే కార్యక్రమా లలో తమ వాలంటీర్లను భాగస్వాములను చేస్తున్నామని తెలిపినారు. అదేవిధంగా తమ వాలంటీర్లు రేపు మరియు ఎల్లుండి సంగారెడ్డి పట్టణంలోని ప్రతి ఇంటికి తిరిగి పోలియో చుక్కలను వేసుకొని బాల బాలికలకు పోలియో చుక్కలను వేస్తారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, ఇతర అధికారులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాదిగల అలయ్ బలయ్ కార్యక్రమం

**- మహా ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగ్ రావు ఆధ్వర్యంలో - దళిత, బహుజన నాయకులు, జర్నలిస్టులు, కళాకారుల హాజరు**





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.** సూరారం గ్రామంలోని విఐపి ఫంక్షన్ హాల్లో 5వ మాదిగల అలయ్ బలయ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. మహా ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముత్యపాగ నర్సింగ్ రావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో మహా ఎంఆర్పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ముత్యపాగ శ్రీశైలం, మీడియా ఇంచార్జ్ రాగాల ఆనంద్ నేతృత్వంలో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా దళిత, బహుజన సంఘాల నాయకులు, జర్నలిస్టులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యతకు నాంది పలికారు. వక్తలు మాట్లాడుతూ సమాజ ఐక్యతను బలోపేతం చేస్తున్నాయని, బహుజన సంకల్పానికి అద్దం [illegible] అభిప్రాయపడ్డారు.ఈకార్యక్రమంలో కూకట్పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు గూడ ఐలయ్య, దళిత సంఘాల నాయకులు విజయభాస్కర్, అమర్ బాబు,జాన్, దళిత కాలకారుడు సీనియర్ జర్నలిస్ట్ డప్పు రామస్వామి, దళిత సంఘా ల నాయకులు కళాకారుడు దుడ్డు రాహుల్ , కుత్బుల్లాపూర్ దళిత సంఘాల మాజీ అధ్యక్షుడు గట్టు అశోక్, బీజేపీ కుత్బుల్లాపూర్ నాయకులు, పులి బలరామ్, వెంకట్రావు, అబ్రహం, సీనియర్ దళిత నాయకులు మేకల ఎల్లయ్యా , కుత్బుల్లాపూర్ సీనియర్ జర్నలిస్ట్ ఎల్లంపల్లి, గోపాల్ రెడ్డి, పవన్ రెడ్డి,నామ మోహన్,శ్రీకాంత్, బలరాజ్, రాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం చివరగా సాంస్కృ తిక ప్రదర్శనలు, గీతాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. సమాన త్వం, ఐక్యత, న్యాయం పట్ల ప్రతిజ్ఞతో ఈ వేడుక ముగిసింది

# ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం కార్యక్రమంలో.బేగంపేట ప్రభుత్వ డిగ్రీ ఉమెన్స్ కళాశాల విద్యార్థులు

**సదాశివపేట,వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పటాన్ చేరువు మండలం ఐనోల్ పెద్దకంజర్ల గ్రామం లలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం అయినోల్ గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో యోగాసనాలతో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కార్యక్రమాలు ప్రారంభించారు గ్రామాలలో ఓటరు చైతన్య కార్యక్రమాన్ని విధి విధులు తిరుగుతూ ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరించారు ప్రజాస్వామ్యాన్ని విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ సర్వే ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం లో భాగంగా గ్రామంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి నిరుద్యోగులు నిరాశ పడొద్దు బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయరాదు శ్రీ ఆరోగ్య సమస్యల గురించి అవగాహన చెప్పడం జరిగిందన్నారు సైబర్ నేరగాళ్లకు మరియు క్రైమ్ మాదక ద్రవ్యాల గృహహింస లాంటివి పైన అవగాహన తెలుపడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో




జాతీయ సేవా పథకం చైర్మన్ ప్రొఫెసర్ కే పద్మావతి యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి నర్సింలు యూనిట్ 3 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధుకర్ రావుల ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం జరుగుతుందన్నారు

# ఇక్కడ దెబ్బకొడితే ఢిల్లీలో తగలాలె







**వాస్తవ తెలంగాణ బోరబండ ప్రతినిధి మల్లికార్జున్ :**
హైదరాబాద్: జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీని దెబ్బకొడితే ఢిల్లీలో తగులుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇవాళ ఆయన జూబ్లీహిల్స్ లో నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడారు. రేవంత్ రెడ్డి లాంటి దివాళా కోరు ముఖ్యమంత్రిని ఎక్కడా చూడలేదన్నార. గతంలో జూబ్లీహిల్స్లో కాంగ్రెస్ తరపున అజారుద్దీన్ పోటీ చేశారు.. ఇప్పుడు ఎమ్మె ల్సీ అంటూ అజారుద్దీన్ ను మభ్యపెట్టి పక్కకు పెట్టా రని విమర్శించారు. అజారుద్దీన్ ను ఎలా మోసం చేశారో. బీసీలను కూడా అలాగే మోసం చేశారని ఫైర్ అయ్యారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని నమ్మించి.. చివరకు కోర్టుల మీద నిందలు వేస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ బుద్ధి చె ప్పాలని.. జూబ్లీహిల్స్లో దెబ్బ కొడితే ఢిల్లీలో ఉన్న కాంగ్రెస్ హైకమాండకు దెబ్బ తగలాలని పిలుపుని చ్చారు. కారు కావాలో.. బుల్డోజర్లు కావాలో జూబ్లీ హిల్స్ ప్రజలే నిర్ణయించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ నేతలు అప్పుడే అక్రమాలకు తెరతీశారనిజూబ్లీహిల్స్లో ఒకే ఇంట్లో 43 ఓట్లు రాయించినారని ఆరోపించారు. దొంగ ఓట్లను ఎదుర్కోవడంపై పార్టీ పరంగా దృష్టి సారించామని చెప్పారు. ఓడిస్తేనే ఆరు గ్యారెంటీలు జూబ్లీహిల్స్లో కాంగ్రెస్ను ఓడిస్తేనే ఆరు గ్యా రంటీలు అమలవుతాయని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. తమ హయాంలో పేదల కోసం బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశామని చెప్పారు. అక్కడ పనిచేసే వైద్యులు, సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదన్నారు. మందులు కూడా ఉండటం లేదని వాపోయారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లే కూలు స్తున్నారని, పెద్దలవి కూల్చడం లేదని హరీశ్ రావు ఆరోపించారు.

**– మాగంటి సునీత కంటతడి**

జూబ్లీహిల్స్ఉప ఎన్నిక బీఆర్ఎస్అభ్యర్థి మాగంటి సునీత కంటతడి పెట్టారు. రహమత్ నగర్లో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో తన భర్త గోపీనాథ్ ను తలుచుకొని స్టేజీపైనే వెక్కివెక్కి ఏడ్చారు. వెంటనే కుటుంబసభ్యులు, మాజీ మంత్రి కేటీఆర్ చొరవ తీసుకుని ఆమెను ఓదార్చే ప్రయత్నం చేశారు.

# ముత్తంగిలో 12 కోట్ల 30 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** తెల్లాపూర్ మున్సిపాలిటీ ముత్తంగి గ్రామ పరిధిలోని వివిధ కాలనీలలో 12 కోట్ల 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు సోమవారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా విలీనమైన గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ముత్తంగి పరిధిలోని నూతన కాలనీలలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, పార్కుల అభివృద్ధికి నిధులు కేటాయించామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు.

# గడ్డపోతారంలో నార్కోటిక్ అధికారుల తనిఖీలు


**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:**
సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం పులిగిల్లా ఫంక్షన్ హాల్లో సోమవారం డ్రగ్స్, నార్కోటిక్, సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. ఎలాంటి అనుమతులు లేకుండా రసాయన కెమికల్ డ్రమ్ములు నిల్వ చేసినట్లు సమాచారం అందడంతో అధికారులు అక్కడికి చేరుకుని, హెటిరో పరిశ్రమకు చెందిన డ్రమ్ములను స్వాధీనం చేసుకున్నారు. జనావాసాల్లో కెమికల్ నిల్వ చేయడంపై అధికారులు కేసు నమోదు చేశారు.



# జోరుగా అక్రమ ఇసుక వ్యాపారం

**- బీ భారీగా సొమ్ము చేసుకుంటున్న దళారులు**
**-: మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్న వ్యాపారం**
**-: పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు**

**(వాస్తవ తెలంగాణ న్యూస్ పుల్కల్ ప్రతినిధి)**
పుల్కల్ మండల పరిధిలోని ఇసోజిపేట .కోడూర్ గ్రామాలలోని. ప్రభుత్వ భూమి వందల ఎకరాలలో ఉంది అందులో ప్రభుత్వం పర్యావరణాన్ని పెంచేందుకు అట్టి భూమిలో చెట్లను నాటారు పర్యావరణాన్ని పరిరక్షించే ఫారెస్ట్ అధికారులు కానీ అందులో నుంచి కొందరు దళారులు ఫారెస్టు అధికారులతో కుమ్మక్కై రాత్రి. పగలు తేడా లేకుండా. అనునిత్యం భారీ ఎత్తున ఇసుక రవాణా కొనసాగుతుంది ఇట్టి విషయం ఫారెస్ట్ అధికారులకు తెలిసినప్పటికీ దళారుల నుంచి భారీ ఎత్తున ముడుపులు ముట్టడంతో సంబంధిత అధికారులు దళారులకు కుమ్మక్కై ఇసుక వ్యాపారాన్ని మూడు పూలు ఆరు కాయలుగా .కొనసాగిస్తున్నారు .ఇట్టి అడవి ప్రాంతం గిరిజన తండాలలో ఉండడంతో అట్టి గిరిజనులు కొందరు గ్రామస్తులతో చేయి కలిపి. రాజకీయ నాయకుల అండదండలతో ఈ వ్యాపారం జోరుగా కొనసాగుతుందని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. ఇట్టి విషయాన్ని సంబంధిత శాఖ అధికారులకు. పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ .ఏ ఒక్క అధికారి ఈ సుక మాఫియా పై ఏ నాడు ఫారెస్ట్ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు ఎందుకంటే



ఇసుక మాఫియా దళారులు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి వేస్తున్నారని ఆయా గ్రామస్తులు అంటున్నారు అడవి ప్రాంతంలో ఇసుక తీయడం ద్వారా భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు కావున ఇప్పటికైనా సంబంధిత ఫారెస్ట్ అధికారులు స్పందించి అట్టి అక్రమ ఇసుక వ్యాపారాన్ని నిలిపివేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు లేనియెడల రెండు గ్రామాల ప్రజలు ఏకమై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆ యా గ్రామాల ప్రజలు హెచ్చిస్తున్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**- లబ్ధిదారులకు అండగా బీ ఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ**




**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని శంభీపూర్లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సిఫారసుతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.3 లక్షల విలువైన మొత్తం 7 చెక్కులు మంజూరయ్యాయి. ఈ చెక్కులను సంబంధిత లబ్ధిదారులకు కృష్ణ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా శంభీపూర్ కృష్ణ మాట్లాడుతూ ం "ఆపదలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ అమూల్యమైన సహాయం అవుతుందన్నారు. వైద్య చికిత్సల కోసం ఇబ్బందులు పడుతున్న వారికి ఈ నిధులు గొప్పగా ఉపయోగపడుతున్నాయి అని తెలిపారు. ప్రతి అర్హుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గద్దె నరసింహా, మాజీ ఎంపీటీసీ ఆకుల భార్గవ్, పీఏసీఎస్ డైరెక్టర్ అర్కల జీతయ్య, మాజీ వార్డు సభ్యుడు ఉప్పరి బాలకృష్ణ, పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# 16 నుండి పటాన్చెరు వేదికగా ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాలు

**- ఉమ్మడి మెదక్ జిల్లా ఎంపిక పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్**







**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**
రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు వేదికగా పటాన్చెరు నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతున్నామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం వేదికగా ఈనెల 16 నుండి 18 తేదీ వరకు జరగనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్, కబడ్డీ రాష్ట్ర స్థా యి పోటీల ఏర్పాట్లను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా టీం అండర్ 14, అండర్ 17 కబడ్డీ బాలుర బాలికల ఎంపిక పోటీలను ఆయన ప్రారంభిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పటాన్చెరు నియోజ కవర్గ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలకు ఆతిథ్యం అందిస్తున్నామని తెలిపారు. 33 జిల్లాల నుండి 400 మంది క్రీడాకారులు, 60 మంది కోచులు, 160 మంది వ్యాయామ ఉపాధ్యాయులు ఈ క్రీడోత్సవాలలో పాల్గొనబోతు న్నారని తెలిపారు. మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా వాలీబాల్ కబడ్డీ అంశాలలో ఈ పోటీలు జరగనున్నాయని తెలిపారు. 40 లక్షల రూపాయలు సొంత నిధులతో క్రీడోత్సవాల నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారులతోపాటు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జూనియర్ కళాశాలలో సిపిఆర్ చికిత్సపై విద్యార్థులకు అవగాహన

**- వెల్దుర్తి కళాశాల అధ్యాపక బృందం తో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సౌజన్య విద్యార్థులకు అవగాహన కల్పించారు**





**మెదక్ జిల్లా వెల్దుర్తి వాస్తవ తెలంగాణ** శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వెల్దుర్తిలో కళాశాల ప్రిన్సిపల్ బి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెల్దుర్తి డాక్టర్ సౌజన్య మేడం సి పి ఆర్ పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది అనగా కార్డియోపల్మనరీ రీసస్టేషన్ ఇది గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు లేదా శ్వాస తీసుకోనప్పుడు ప్రాణాలను కాపాడుకోవ డానికి చేసే అత్యవసర ప్రథమ చికిత్స
ఇది కార్డియాక్ అరెస్టు వంటి అత్యవసర పరిస్థితుల్లో ముఖ్యంగా గుండె ఆగిపోయినప్పుడు రక్తప్రసరణ మరియు ఆక్సిజన్ అందేలా చేయడానికి చేసే ఒక ప్రాణాలను రక్షించే ప్రక్రియ సిఆర్పి చేసే ముందు తీసుకోవలసిన జాగ్రత్తలు

- **సేఫ్ ప్లేస్ కు తరలించాలి**
- **పేషెంట్ రెస్పాండ్ అవుతున్నాడా లేదా చూసుకోవాలి**
- **పేషెంట్ కు రైట్ సైడ్ ఉండాలి**
- **పేషంట్ బ్రీత్ కూడా చూడాలి**
- **సిపిఆర్ స్టార్ట్ చేసేముందు 108 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలి**
- **రెండు నిమిషాలలో 100 నుంచి 120 సార్లు ఛాతి పైన బలంగా ప్రెస్ చేయవలెను**

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తోపాటు అధ్యాపక బృందం మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు

# ప్రభుత్వ స్థలాలు ప్రజల సొత్తు పరిరక్షణకు

**-హైడ్రాకూ ఫిర్యాదు చేసినా కార్పొరేటర్ శిరీషా సోమశేఖర్ రెడి**






**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్/**
మేడ్చల్ జిల్లా కాప్రా మండలం లోని జైజవన్ నాగర్ పరిధిలోని 376 సర్వే నంబర్ లోని 12గుంట ల భూమి ఆక్రమించి డూప్లెక్స్ ఇండ్లు నిర్మాణం చేశారు. వీటి పై శనివారం కప్రా మండల తహసిల్దార్ సుచరిత విచారణ చేపట్టి ప్రత్యక్షంగా పర్యవేక్షించి విలేజ్ మ్యాప్ ప్రకారం 376/సర్వే నంబర్ లో 12గంటల భూమీ ఆక్రమించి ఇండ్లు నిర్మాణం చేసినట్టు విచారణ లో తేలింది.ఆదివారం ఫెన్సింగ్ వేసి ప్రభుత్వం అధీనం లోకి తీసుకోవడం జరుగుతుంది అని తహసిల్దార్ సుచరిత తెలిపారు. కార్పోరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు ప్రజల సొత్తు వాటిని ఎవరూ ఆక్రమించినా ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది అని అన్నారు. ఇక్కడా డూప్లెక్స్ ఇండ్లు నిర్మాణం చేస్తున్ననటువంటి వాటికి ఏలాంటి పరిమిషన్స్ లేకున్నా వారికి ఎంక్రోచ్ నోటీస్ ఇవ్వడం జరిగింది. 7రోజులలో సమాధానం వచ్చినా తరువాత అధికారికంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని కార్పొరేటర్ శిరీషా సోమశేఖర్ రెడ్డి తెలిపారు.కబ్జాదారులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, వారి వెనకాల ఎంతటి వారు ఉన్నా వెనక్కి తగ్గకుండా,స్థలం కబ్జా నుండీ స్వాధీనం చేసుకుని ప్రజా ప్రయోజనార్థం ఉపయోగించాలని కార్పొరేటర్ శిరీషా సోమశేఖర్ రెడ్డి అన్నారు.

# నాగారం బతుకమ్మ కుంట పై హైడ్రా కు ఫిర్యాదు

**- ప్రభుత్వ ప్రతి అడుగు ప్రజల కోసం నాగారంబీజేపీ నాయకులు**




**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్**/మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ బీజేపీ నాయకులు సోమవారం హైడ్రా కమీషనర్ రంగనాథ్ సార్ కలవడం జరిగింది. హైడ్రా రాకముందు కట్టుకున్న ఏ భవనాల వరకు హైడ్రా వెల్లదు ఇది అందరూ గమనించాలని హైడ్రా అధికారులు తెలిపారు. హైడ్రా వచ్చిన తర్వాత ఎవరైతే ప్రభుత్వ ల్యాండ్ గానీ పార్క్ లు కబ్జా చేసి భవనాలు నిర్మిస్తే కచ్చితంగా కూల్చి వేయడం జరుగుతుందని చెప్పారు. ఉదాహరణకు :: బతుకమ్మ కుంట చాలావరకు కబ్జాకు గురి అయింది.అమాయక ప్రజలు కొంత మంది కొనుక్కొని ఇండ్లు కట్టుకున్నారు. వాళ్ళని ఇబ్బందులు పెట్టకుండా, ఇప్పుడు ప్రస్తుతం బతుకమ్మ చెరువు ఐదు ఎకరాల వరకు ఉన్న దానినే స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది అని చెప్పారు. ఎవరైతే హైడ్రా రాకముందు కట్టుకున్న ఇంటి దగ్గరికి వచ్చి మీరు ప్రభుత్వ భూములలో కట్టుకున్నారు అని మీ బిల్లింగ్ కూల్చి చేస్తామని ఎవరైనా వచ్చి బెదిరింపులకు పాల్పడితే హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేయాలని చెప్పారు. మీరు కూడా సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వాస్తవాలు తెలియజేయండి అని మాకు వివరించడం జరిగింది. కావున ప్రజలందరూ గమనిం చవలసిన విషయం హైడ్రా రాకముందు కట్టుకున్న ఇండ్లకు హైడ్రా ఎటువంటి ఇబ్బందులు పెట్టదని హైడ్రా అధికారులు తెలిపారు అని నాగారం మున్సిపాలిటీ బీజేపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో దమ్మాయిగూడ బీజేపీ అధ్యక్షులు నరేష్ పటేల్, నాగారం మున్సిపాలిటీ బీజేపీ నాయకులు పీవీఆర్,కమలాకర్,తదితరులు.

# సింగూరు ప్రాజెక్టు వద్ద ఘనంగా జారత్ మహబూబ్ఉర్సు ఉత్సవాలు

**-బీ అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**-: పీఠాధిపతి మహమ్మద్ సమద్**





**(వాస్తవతెలంగాణపత్రక పుల్కల్ ప్రతినిధి)**
పుల్కల్ మండల పరిధిలోని సింగూరు ప్రాజెక్టు వద్ద ప్రవక్త అయిన జారత్ మహేబూబ్ ఉర్సు ఉత్స వాలు ఘనంగా జరిగాయి మొదటి రోజుగంధం .రెండవ రోజు .దీపారాధన .మూడవరోజు. జారత్. నిర్వహిస్తారు ఇట్టి ఉర్సు ఉత్సవాలకు మండల ప్రజలే కాకుండా ఆయా జిల్లాల నుండి భారీ ఎత్తున భక్తులు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో స్వామివారిని ప్రత్యేక పూజలు నిర్వహించి చాదర్ పూలతో సన్మానిస్తారు అనంతరం అట్టి దర్గా పీఠాధిపతి అయిన మహమ్మద్. సమద్ గారి ఆధ్వర్యంలో.ఖవ్వాలి (భజన) మూడు రోజులపాటు నడుస్తుందన్నారు పీఠాధిపతులు పేర్కొన్నారు ఈ ఉర్సు ఉత్సవాలు గత 19 సంవత్స రాలుగా కొనసాగుతుందని వారన్నారు తమ మొహమ్మద్ ప్రవక్త అయిన సల్లెల్లాహు అలైహి వ సల్లం గారి ఆశీర్వాదంతో ఇక్కడికి వచ్చిన భక్తుల కోరుకున్న కోర్కెలను తీర్చడమే కాకుండా వారి కుటుంబాలను అనునిత్యం సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని తమ.మురుష్యత్ (స్వామి) వారైనా మహమ్మద్ జారత్ మై హే బూబ్ గారి ఆశీస్సులతో తమను నమ్మిన భక్తులకు ఏ లాంటి ఆపదలు రాకుండా తమ స్వామి గారి ఆశీస్సులతో ప్రజలు ఎల్లప్పుడూ రైతులు పచ్చని పంటలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా తమ జీవితాలను కొనసాగించా లని ఆ భగవంతుడు తమకు నమ్మిన భక్తులకు ఎలాంటి కష్టాలు రాకుండా చూస్తారన్నారు ఈ ఉత్సవాల కు వచ్చిన భక్తులకు మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు ఈ ఉర్సు ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పుల్కల్ పోలీసులు గట్టి భద్ర ్త ఏర్పాట్లను నిర్వహించారు దీంతో ఉర్సు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**- పటాన్చెరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం**




**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**
రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో చేపడుతున్న సంస్కరణల మూలంగా ప్రభుత్వ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు రావడంతో పాటు, విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తు న్నారని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు వివిధ పరిశ్రమల సహాయ సహకారాలతో నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు.పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాం ్శాల లో మన ఊరు మన బడి పథకం ద్వారా 67 లక్షల రూపా యలతో నిర్మిం చిన 4 అదనపు తరగతి గదులు, ఆర్డిసి కాంక్రీట్ ఇండస్ట్రీస్ సి ఎస్ ఆర్ నిధులతో 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన మరో రెండు అదనపు తరగతి గదులను సోమవారం ఆయన ప్రారంభించారు..ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ, నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడంతో పాటు ఆధునిక వసతులతో విద్యాబోధనను అందిస్తున్నామని పేర్కొన్నా రు.ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలలో ఉద్యోగాలు సాధిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. పది లక్షల రూపాయల సి ఎస్ ఆర్ నిధులతోపాఠశాలకురంగులువేయించడంజరిగిందనిపేర్కొన్నారు.

# క్రీడాకారులకు ఆర్థిక సహకారం అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**
విద్యార్థి దశ నుండి క్రీడల పట్ల ప్రోత్సాహం అందిస్తే.. అద్భు తమైన విజయాలు సాధిస్తా ్రని. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు హాజరవుతున్న ఇద్దరు క్రీడాకా రులకు ఎమ్మెల్యే గూడెం మహిపా ల్ రెడ్డి ఆర్థిక సహకారం అందించి వారి ప్రతిభను ప్రోత్సహించారు. ఇటీవల మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో జరిగిన ఉషూ (కిక్ బాక్సింగ్) రాష్ట్ర స్థాయి పోటీల్లో బీరంగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఎం. అశ్విని అండర్ 17 విభాగంలో బంగారు పతకం సాధించింది. త్వరలో కాశ్మీర్లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఇదే పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న రుత్విక రెడ్డి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా స్థాయి షటిల్ బ్యాట్మెంటన్ పోటీల్లో బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ మేరకు సోమవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అశ్విని కి 30 వేల రూపాయలు, రుత్విక రెడ్డికి 40 వేల రూపాయల ప్రోత్సాహక బహుమతి అంద ేజేశారు. జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలలో మెరుగైన ప్రదర్శనతో జాతీయ స్థాయిలో పటాన్చెరు పేరు ను నిలబెట్టాలని కోరారు. క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చా రు. విద్యార్థులను క్రీడలపట్ల ఆసక్తి పెంపొందించేలా సంపూర్ణ సహకారం అందిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత, ఫిజికల్ డైరెక్టర్ అమూల్యను ఎమ్మెల్యే జిఎంఆర్ అభినందించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఏ సిఎస్ చైర్మన్ అనంతరెడ్డి తాసిల్దార్ బాల లక్ష్మి

- రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల ఆశ్రయించాలి
- రైతుల నుండి ధాన్యాన్ని నేరుగా సేకరించడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం
- ప్రభుత్వ మద్దతు ధరను రైతులు వినియోగించుకోవాలన్నారు






**మెదక్ జిల్ల వెల్దుర్తి వాస్తవ తెలంగాణ**వెల్దుర్తి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ అనంతరెడ్డి వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో ధాన్యము కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగింది రైతులు ప్రభుత్వ మద్దతు ధరను ఉపయోగించుకోవాలని ప్రోత్సహించారు మరియు కేంద్రాలు దళారుల నుండి రక్షణ కల్పిస్తాయి రైతుల నుండి ధాన్యాన్ని సేకరించడానికి కేంద్రాలను ఏర్పాటు చేయడం ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన గ్రామాలు వెల్దుర్తి మంగళపర్తి కుక్కునూరు జలాల్పూర్ మానేపల్లి చర్లపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహ యాదవ్ వ్యవసాయ విస్తరణ అధికారి మాజీద్ హుస్సేన్ అధికారులు రైతులు పాల్గొన్నారు

# కుత్బుల్లాపూర్ పైప్‌లైన్ రోడ్డుపై స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణం ఎప్పుడు

**- పులి బలరాం - ఆకుల సతీష్**





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**
కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సుచిత్ర నుండి షాపూర్ నగర్ వరకు వెళ్లే ప్రధాన రోడ్డులో ఫాక్ సాగర్ నాలాపై కేవలం 10 అడుగుల రోడ్ మాత్రమే ఉండటం వల్ల ప్రతిరోజూ వందలాది వాహనదారులు తీవ్ర ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై పలుమార్లు ప్రజలు ఆందోళన వ్యక్తం చేసినా, ఇప్పటివరకు ఎలాంటి శాశ్వత పరిష్కారం లభించలేదు.2022లో ఎస్ఆర్డీపీ ప్రాజెక్టు కింద రూ.56 కోట్ల నిధులు ఈ ప్రాంతానికి మంజూరయ్యాయని సంబంధిత జీవోలో స్పష్టంగా పేర్కొనబడింది. అయితే ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. ఈ నేపథ్యంలో పులి బలరాం మరియు ఆకుల సతీష్ నాయకత్వంలో స్థానిక ప్రజలు కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ నరసింహ కి ఫిర్యాదు సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "కుత్బుల్లాపూర్ ప్రజలు దశాబ్దాలుగా ట్రాఫిక్ కష్టాలతో సతమతమవుతున్నారు. మూడు సార్లు హ్యాట్రిక్‌గా గెలిచిన టీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద 2022లో ఎస్ఆర్డీపీ కింద రూ.56 కోట్ల నిధులు మంజూరయినట్లు చెప్పుకొని ప్రజలతో ప్రచారం చేసినా, ఈరోజు వరకు ఒక్క పనీ ప్రారంభం కాలేదు. ప్రజలతో మోసం చేసిన ఈ ఎమ్మెల్యేకి రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని" అన్నారు.తన సొంత గ్రామంలోని రోడ్డు విస్తరణ పనుల వల్ల భూములు కోల్పోయిన ప్రజలకు ఇప్పటివరకు నష్టపరిహారం కూడా ఇవ్వలేని చేతగాని ఎమ్మెల్యే ఇప్పుడు బ్రిడ్జ్ పనులు చేయకుండానే సన్మానాలు చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. వెంటనే ఎస్ఆర్డీపీ మరియు జీహెచ్ఎంసీ అధికారులు స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు ప్రారంభించకపోతే మున్సిపల్ ఆఫీస్ ముందు భారీ ధర్నా చేపడతామని హెచ్చరించారు.జీడిమేట్ల డివిజన్‌లో పార్క్ అభివృద్ధి పనులు తక్షణమే ప్రారంభించాలి అలాగే జీడిమెట్ల డివిజన్ పరిధిలోని రుక్మిణి ఎస్టేట్ కాలనీలో పార్క్ స్థలాన్ని ఎమ్మెల్యే బంధువులు ఆక్రమించినట్లు స్థానికులు ఫిర్యాదు చేయగా, హైడ్రా అధికారులు తక్షణమే స్పందించి ఆ స్థలాన్ని రక్షించి, కాంపౌండ్ వాల్ నిర్మించి బోర్డు ఏర్పాటు చేశారు.అయితే ఇప్పటివరకు పార్క్ శుభ్రత, పచ్చదనం, బెంచీలు, పిల్లల ఆట స్థల అభివృద్ధి వంటి పనులు చేపట్టకపోవడంపై పులి బలరాం మరియు ఆకుల సతీష్ డిప్యూటీ కమిషనర్‌ను నిలదీశారు. దీనిపై స్పందించిన డిప్యూటీ కమిషనర్ వారం రోజుల్లో పార్క్‌ను పూర్తిగా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.నాయకులు చేసిన విజ్ఞప్తికుత్బుల్లాపూర్ పైప్‌లైన్ రోడ్డుపై ఫాక్ సాగర్ మీద స్టీల్ బ్రిడ్జ్ పనులు తక్షణమే ప్రారంభించాలి.రుక్మిణి ఎస్టేట్ పార్క్ అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి. ప్రాజెక్టు నిధులు వృథా కాకుండా సంబంధిత అధికారులపై పర్యవేక్షణ బలోపేతం చేయాలి.ఈ కార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్, అరుణ్ రావు, జగదీష్ గుప్తా, దయాకర్, రామకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో విజయవంతంగా ముగిసిన టెక్ ఫెస్ట్ జోనల్స్






పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:
భారతీయ సాంకేతిక సంస్థ (ఐఐటీ) బాంబే సహకారంతో హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఆసియాలోనే అతి పెద్ద సైన్స్ అండ్ టెక్నాలజీ ఫెస్టివల్ %–% టెక్ ఫెస్ట్, ఐఐటీ బాంబే యొక్క ప్రాంతీయ రౌండ్ అయిన టెక్ ఫెస్ట్ హైదరాబాద్ జోనల్స్ 2025ను విజయవంతంగా నిర్వహించింది. గీతంలోని ఈఈసీఈ విభాగంతో పాటు జీ-ఎలక్ట్రా (స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్) నిర్వహించిన ఈ టెక్ ఫెస్ట్ జోనల్స్ పోటీలు విద్యార్థులలో ఆవిష్కరణ, సమస్య పరిష్కారం, సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అదే సమయంలో వారి నైపుణ్యాలు, సృజనాత్మకతను ప్రదర్శించడానికి జాతీయ వేదికను అందించారు.హైదరాబాదు ఎడిషన్ లో నాలుగు ప్రధాన పోటీలు జరగ్గా, ఈ ప్రాంతంలోని పాఠశాలలు, కళాశాలలకు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

- కోడ్ కోడ్: ఆన్ లైన్ కోడింగ్ ఛాలెంజ్ (తొమ్మిదో తరగతి నుంచి ఇంజనీరింగ్ చివరి ఏడాది విద్యార్థుల వరకు)
- మెష్ మెరైజ్: లైన్ ఫాలోవర్ రోబోటిక్స్ ఛాలెంజ్
- కోజ్మో క్లెంచ్: పిక్ అండ్ ప్లేస్ మాన్యువల్ నియంత్రించే కంట్రోల్డ్ బాట్ పోటీ
- టీఎఫ్ వో (టెక్ ఫెస్ట్ ఒలింపియాడ్): పాఠశాల విద్యార్థుల కోసం టెక్నికల్ క్విజ్ (8–10 తరగతులు)

గీతంలోని ఆరుగురు అధ్యాపకులు, 40 మంది విద్యార్థి వాలంటీర్లు, ఇద్దరు సాంకేతిక సిబ్బంది సమన్వయంలో దాదాపు 400 మందికి పైగా ఔత్సాహిక విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలు అసాధారణమైన సృజనాత్మకత, బృంద కృషి, ఆవిష్కరణలను ప్రదర్శించి విజయవంతంగా ముగిశాయి. ఇందులో పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు.స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవిల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని, అధ్యాపకులు ఎం.నరేష్ కుమార్, బి. బాలాజీ నాయక్ సమన్వయం చేశారు. విద్యార్థి సమన్వయకర్తలు ఎం.గౌరీశంకర్, ఎ.వేణురెడ్డి తదితరులు అంకితభావంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించి, విజయవంతం చేయడానికి కృషి చేశారు.

# ఓటు హక్కు పరిరక్షణకు పునరంకితమవ్వాలి

## - మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**- గాజులరామారంలో నిర్వహించిన ఓటు చోరి సంతక ప్రచార సమావేశానికి విశేష స్పందన**






గాజులరామారం, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సత్యగౌరి కన్వెన్షన్ హాల్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో "ఓటు చోరి సంతక ప్రచార సమావేశం" ఘనంగా జరిగింది. నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాలు, యువజన నాయ కులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని అడ్డుకునేందుకు ఏఐసీసీ ప్రియతమా నేత రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ప్రతి పౌరుడి శక్తి, ఆ హక్కును హరించే ప్రయత్నం ఎవరి తరం కాదని స్పష్టం చేశారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే , రాహుల్ గాంధీ దృఢసంకల్పంతో దేశవ్యాప్తంగా ఓటర్ల జాబి తాలో అవకతవకలు జరగకుండా ఈ సంతక కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. "ఒక్కరికి ఒక్క ఓటు" అనే నినా దంతో ప్రతి పౌరుడు అవగాహనతో ముందుకు రావాలని ఆయ న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్, సెక్రటరీ విశ్వనాథన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ తో పాటు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సంతకాల సేకరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పరిరక్షణ దిశగా చేపట్టిన ఉద్యమానికి బలం చేకూర్చిందని స్థానిక నేతలు అభిప్రాయపడ్డారు.

# విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**- విజయవంతంగా ముగిసిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా కబడ్డీ పోటీలు**
**-విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్**







పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:
పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానం కేంద్రంగా జరుగుతున్న 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా కబడ్డీ టోర్నమెంట్ ముగింపు వేడుకలు సోమవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. విజేతలకు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి బహుమతులు పంపిణీ చేశారు. పోటీలలో విజేతలుగా నిలిచిన చెట్లు ఈనెల 16వ తేదీ నుండి పటాన్చెరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర గలిగిన మైత్రి మైదానాన్ని రాష్ట్ర జాతీయ క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు సంపూర్ణ సహకారం అందిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేలా అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. విద్యతోపాటు క్రీడలను సైతం ప్రోత్సహించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డీఎస్పీ ప్రభాకర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ వినాయక్ రెడ్డి , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి , ఎస్జీఎఫ్ సెక్రటరీ శ్రీనివాసరావు, ఎంఈఓ పటాన్చెరు నాగేశ్వర్ నాయక్ గారు, కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముక్తార్ జానీ , సీనియర్ ప్లేయర్ మరియు మాజీ ప్రెసిడెంట్ ఎల్లయ్య , గౌసుద్దీన్ పాల్గొన్నారు. ఫలితాలు:అండర్ 17 బాలికలు %–% సంగారెడ్డి జిల్లా మెదక్ జిల్లాఅండర్ 17 బాలురు %–% సిద్దిపేట జిల్లా సంగారెడ్డి జిల్లాఅండర్ 14 బాలికలు %–% సిద్దిపేట జిల్లా సంగారెడ్డి జిల్లాఅండర్ 14 బాలురు %–% సంగారెడ్డి జిల్లా మెదక్ జిల్లా

# ఒత్తుకుండ

గుడిశె అంటుకుంది. బయట గట్టేసిన మేకలు, మంటల అగడుకు తల్లడిల్లి మబ్బును దాకేటట్టు వొర్రుతాన్నై. అగ్గి శిమ్మికొచ్చి ఆకలాకలని దొరికిందల్ల మింగుకుంట..'పేదింటి బక్కపీనుగా.. భలే రుషిగ ఉన్నవే!'.. అంటూ లొట్టలేసుకుంట, గుడిశెలున్న రేణుకను బూడిజ్జేసింది!



కానీ, మూలకున్న ఒత్తుకుండ.. అగ్గిని అంగిలెక్క గప్పుకొని ఎదురొడ్డి నిలబడ్డది. ఒళ్లంతా పేదోడి కట్టాన్ని నల్లటి మశిజేషి ఈర తిలకం దిద్దుకున్నది.'కడుపును మసిలిచ్చి, కడజాతోడికి కాసిన్ని మెతుకులెట్టి, కడుపుల బెట్టుకొని సాకుతా! అంటరాని, అవమానపు దురాగతాలపై నా బిడ్డలు గెల్శేదాక.. పేదోడికి పెద్దన్నగా నేనుంట!' అంటంది."దీంట్ల బువ్వ, కూర బెట్టిన. పొద్దుబూకీ సుతరా.. మిగిల్తే మల్లబెడుతా.. సరేనా? ఎవ్వల్లేంది జూసి గిన్నెలు దెచ్చియ్యి. ఇగబో.. మా అత్త జూడకముందే! మల్ల 'గిన్నెలెటు?' అంటది. ఒచ్చేటప్పుడు మౌనికని సుత దీస్కరా. పనంత ఆన్నేబన్నది.. మా అవ్వగని! జర మర్శిపోకు".. రాధ నవ్వింది."ఒత్తం తీయమ్మ.. గట్లెందుకంటవ్! కషేపు మా ఉందునుగని.. కుమ్మరి సమ్మక్కొళ్ల ఇంటికి బొయ్ కుండ దెచ్చుకోవాలే. నిన్న మేకలు అటుర్కి ఇటుర్కెనో.. ఏంపాడో!? ఒత్తుకుండ బల్గింది. ఒక్కడుగు అటుబొయ్యొచ్చి.. మేకల్ని సారన్నకు వొప్పజెప్పి, పోర్ని తీస్కొని దబ్బిన్నె వొత్తతీయమ్మ" గిన్నెలు బట్టుకొని కదిలింది రేణుక.ఆనాడు సాయంత్రం..పనంత ఒడగొట్టి రేణుక, మౌనిక అరుగుమీద కూకున్నరు."ఇప్పుడు కష నిమ్మలంగుందే పాణం! మాపటిల్లి, మా అత్త ఊరికి బోయింది. దానొర్రుడుకు తలకాయ నొచ్చు. కషేపు ఉప్పసబోను ముచ్చటసుత బెట్టనియ్యది.. ఇందాకనే రాజన్న (రాధ భర్త) గుడ పట్నం బోయిండు. ఎప్పుడొత్తడో తెల్వది. వొచ్చేదాకా ఉండరాదుల్లె జర!" అంటూ సాట నిండా అల్లమెల్లిగడ్డ దెచ్చి.. ముందటేశి పక్కనే అరుగు మీద కూకున్నది రాధ."వావ్వో.. ఎవలన్న జూత్తే ఏమన్నున్నదానుల్లా? మా పక్కపొంటి కూకుంటే ఏమనుకుంటరు జనం" నవ్వింది రేణుక."ఎమ్మో.. తియ్యే! ఏమన్న అనుకోని! ఇయ్యాలేమన్న కొత్తనా? ఐదేండ్ల సంది సూత్తలేరా! నా పెండ్లయినకాంచి నువ్వు ఇంట్లనే తినబడితివి. ఇంట్ల మన్శిలెక్క.." అంది రాధ.ఆళ్ల ముచ్చటిని నవ్వింది మౌనిక."నువ్వు అయ్యేపాటికే నన్ను పాపమన్నవ్.. ఎన్నడన్న ఒక్క మాటన్నవ!? మొన్న మీ యారాలు ఇంట్ల పనంత జేపిచ్చుకొని.. గిన్ని మంచిళ్లు సుత బోయలేదమ్మా! మల్ల, ఏం పని జేశినవని కడిగి కంపల బోసింది. సోలెడు బియ్యమే పెట్టింది, అస్సుత మొత్తం పురుగె" రేణుక మాట్లాడుతంటనే.."అదెపాయే.. గా ముచ్చట బంజెయ్యిగ..! యాడాదికోనాడు అన్నట్టు గూసుంటం.. గిట్ల తీర్కగా. పాటలో, గీటలో బాడ్రాదే జర! మస్తు రోజులైతంది నీ గొంతినక" అంది రాధ.'నేను పాడనా!' అన్నట్టు సైగజేసింది మౌనిక.ముగ్గురు నవ్విరు..(మౌనిక పుట్టుకతో మూగ. కానీ, విన పడ్తది. భాష సుత తెల్తది)"ముందుగాల బడి దప్పిచ్చుడు బంజేత్తే.. రాసుడన్న వొచ్చిపాడైతది. అవ్వయ్యను వొదిలిబెట్టి నా ఎంబడిబడితే ఏమొత్తది!" రేణుక కసురుకుంది.

"ఏమనకే దాన్ని! మీ బోటోల్లు సదువుడే గగనం. సరే.. సదివి పట్నంబోయి ఎదుగుదామంటే, కులంజూపి కింద పడేశుడే.. అరిగోస బడాలే! అసొంటిది, అదాడివిల్ల.. మల్ల యెడ్డిది! సదివేంజేత్తది? ఆడివిల్లల బతుకే గట్ల.. అది పేదింటి పిల్లయినా.. పెద్దింటి పిల్లయినా.. గదే కథ! నేనంతో ఇంతో సదివితిని. ఏంజేత్తన్న? ఇంట్లనే పడుండాలే. పేరుకు పెద్దిల్లు, సూత్తె మారాణి! ఇంట్లకెల్లి బైటికి బోలేను. మీ లెక్క బైటికి బోవాలే.. పొలాలు జూడాలే, ముచ్చట్లు బెట్టాలే.. ఐతదానే? గుడ్డిలో మెల్లలెక్క కష నీది, దాందేనే బతుకంటే.. ఏ బాధ లేకుండా!" ఇద్దరికేసి సూశింది రాధమ్మ."ఓషినీ అన్నాలం పాడుబడ! అట్ల అనిపిత్తందానమ్మా నీకు.. ఇప్పుడేంది.. పోరి సదువుకోవద్దు" నోరు లేపింది రేణుక."ఆగంగాకే! నువ్వన్నట్టు సదువుకుంటనే మంచిది" అంది రాధమ్మ.రేణుకను జూషి సైగలు జేశింది మౌనిక. రాధకర్థంగాలే."నాకు సదువొచ్చు.. కథలు రాత్త, బొమ్మల్సుత గీత్త.. రాతల జూపియ్యనా మాటలు?" మౌనిక అంటందని, రేణుక చెప్పంగనే.. ముగ్గురు నవ్వేశారు."ఓయమ్మనే! తెలివిగల్ల పిల్లే! నీ సైగలు నాకేడ దెల్తయ్ గానీ.. ఈ యేడు పదెల్లి సూపెట్టు. మంచి బట్టల్గొంట.. సర్నా?" మౌనిక తల నిమిరింది రాధమ్మ.తలూపి మురిశింది మౌనిక."సరెగని! మంచి పాట వాడ్రాదే రేణుకా?" అంది రాధమ్మ."పుట్టలేని అడవిలోనా పాములున్నాయో మాయల పాములున్నాయో..
పాము నోట్లె రాముని పాదాలున్నాయో.. మాయలపాదాలున్నాయో..ఆకులేని అడవిలోనా మేకాలున్నాయో మాయల మేకాలున్నాయో.. మేక నోట్లె రాముని%ౌ%"పాటను మధ్యలోనే ఆపేసి.."మేకలంటే యాదికొచ్చింది.. సారన్న, నా మేకల్ను ఏంజేత్తండో గదా! యాళ్లకు నీళ్లబెట్టిండో?" అంది రేణుక."అయింత బాడకవోతివే.. ముద్దుగున్నది పాట" అంది రాధ.

"అయినున్నప్పుడు.. గీ పాట్నే బాడేటోడు. 'పోరగండ్లు పుడితే వాళ్లకు గీ పాట్నె బాడాలే!' అనేటోడు. మాకొక్క పోరన్నన్న ఇయ్యకబాయె ఎల్లవ్వ తల్లి. ఐన సంకకి జమిడిక ఏస్కొని పాటవాడితే లందె గోలెంలున్న ఎల్లవ్వ తల్లి లేశి, గజ్జెగట్టి శిందులెయ్యాలే. పతేట పండుగనాడు బైండ్ల ఈరన్న, ఎల్లమ్మేషం గట్టి, బలి జల్లితే.. ఊరంతూగాలే. నన్నన్నాలం జేసి.. ఊరవుతల ఒక్కదానివే ఎల్లమ్మ కట్టాలు బడవే అని పైకిబాయె""బసెక్కి బోతంటే.. గంత కొసకు గుడిశెను జూశినప్పుడల్లా బయమైతదే రేణుక.. అసలు ఎట్లుంటన్నవే? వావ్వో నేనైతె సత్తును!"

"ఇది జూర్రాదమ్మా! ఐనకు మంత్రాలొత్తయని ఊరానూరు మీదబడ్డది! ఐనను పోశమ్మ శింతగట్టేసి.. నరకాలే, సంపాలంటంటే మొక్కని కాల్లేదు. ఏడువని ఏడ్పులేదు. మీ మావ అప్పుడు పెద్దమనిషి. సచ్చి ఏ లోకాన బోయిండో.. మా అయ్యగని! 'ఈరన్న మంచోడ్రా! గవానికేమెర్కర. అసలు మంత్రాలు యాడున్నాయిరా! గట్లురుకొత్తల్లు, సంపుతార్ర! కాపోతే పెళ్లాంమొగలు ఊరౌతల గుడిశేసుకొని బత్తరు తీయుర్రా!' అని తీర్మానం జేసిండు. అదైనంక, యాడాదికే రోగమొచ్చి ఐన పైకిబాయే. పిల్లలు జెల్లల్లేరు.అత్తమావల్లేరు. 'పడుసు పోరంటే అందరికి ఆశేగాదు బిడ్డా.. ఇంటికి రారారు జర!.. పురుగుబూషి కుట్టి సత్తవే!' అని మావొల్లు మొత్తుకున్నా ఇంటికి బోలే నేను""ఎందుకింత మొండి! వాళ్లన్నట్టు ఈడెమున్నదే" తదేకంగా చూసింది రాధ.గుండెలనిండా ఊపిరి బీల్సుకొని.."గట్లుంటదానమ్మా! ఏడున్న గిదే ఒంటరి బతుకు.. ఐన బతికున్నప్పుడు జెప్పేటోడు.. 'నా శిన్నప్పుడు మా అయ్యని గిట్లనే తరిమితే ఈ ఊర్లకొచ్చివడ్డడు. ఇగిప్పుడు నా ఒంతు. ఎటుబోదమే మనం. యాడికి బోయినా.. ఈ కడజాతోడికి కట్టం దప్పది! అవుమానం మన ఇంటిపేరు లెక్క. మనెంటనే వొత్తది. పానంబోయినా.. ఈన్నె ఉండాల్నే రేణుక' అనేటోడు. ఐన శరీరం ఈ మట్లే కలిశి, పాట గాల్ల కలిశింది. పతిరోజు ఐన జమిడక, నా కోసం పాడతన్నట్టు.. 'భయపడకే! నేనీన్నె ఉంటిని!' అన్నట్టు అనిపిత్తది. 'రెండు బుక్కలు తినవ్వ!'.. అన్నట్టు మేకలు యాళ్లకు నన్నే సూత్తయి. ఇగ కన్నబిడ్డసొంటి మౌనికకు నేనే గావాలె.. బువ్వపెట్టి నన్ను అర్సుకుంటన్నందుకు.. నువ్వు మా అవ్వలెక్క. రాజన్నయితే, యాడ గనబడ్డ.. 'తిన్నావ్రా ఓ శెల్లె' అంటడు. నేనెటు బోత, గింతమంది ఉన్నంక. ఈన్నె ఉంట ఈన్నె సత్త. ఏమన్నగానీయ్! భయమేలేదు.."

రేణుక మాటలకి శెవులు నిక్కబెట్టి ఇంటల్లు."ఏన్నుంచొత్తయే గిన్ని మాటలు! నీ ధైర్నానికే మెచ్చుకోవాల్నే రేణుక. మరి గీ పోరేడ దొరికిందే నీ పాణానికి!? ఎంబడే బడ్తది" అని చెరొక రెండు ఎల్లిగడ్డలు పెట్టింది"ఆ! ఏన్లేదమ్మ.. ఒగనాడు నేనూ, దీనవ్వ.. ఎంకన్నకు నాటేయ్య బోయినం! బల్లెకు బోలేదో ఏంపాడో మరి.. అవ్వెంబడొచ్చి మా ఎమ్మటే ఉన్నది. అప్పటికే ఐన సచ్చిపోయి మూన్నెల్లు ఐతంది. గా యశోదమ్మ.. రాజన్న దేవుని అందె లేసుకున్నదట. సోమారం పూజాయే. మతికి రాక పుసుక్కున.. 'ఒక్క! గా నారందుకోవా!' అని చెయ్ తోటి సూపెట్టబోయి ఆమెకు తగిలిన.. గంతే!.. 'నీ కండ్లుమండ.. నీ దినాల్గాను! దేవుడున్న దాన్ని ముండరాండ్లు ముట్టుకుంటర? గింత అన్యాలమానుల్ల!' అని తీరొక్క బూతుగక్కింది. దబదబ ఒడ్డుకుబోయి, బోరు కింద మునిగి తడిబట్ట తానంజేసింది.. మనిషికొగ మాటన్నరు. 'మొగన్ని మింగిగూకున్నది. ఓర్వని కండ్లది.!' అని ఓగామె అనంగనే.. కంట్లె నీల్లాగలే! శేతులున్న నారు ఆడబడేశి.. ఇంటికొచ్చి ఒలపోశిన. పాపమనిపిచ్చిందో! గీ పిల్ల నా ఎన్కనె వొచ్చింది. నన్నుజూశి ఒకటే ఏడుసుడు. 'నా బిడ్డగదనే!' అని పోరిని బట్టుకొని దమ్ముదమ్మార ఏడ్సిన. గప్పట్నుంచి ఒగలగొగలంటె ఇష్టం. కొన్ని రాత్రుల్లయితే.. ఒక్కతే ఇంటికొచ్చి పండేది. దీనవ్వయ్య ఊరంత ఎతికేటోళ్లు. ఇప్పుడు అల్వాటుబడ్డరు. కానరాక పోతే నాకాన్నె ఉన్నదనుకుంటరు. నాకున్న సొమ్మంత దీనికే. నాకెవలున్నరు. నేను సచ్చిన్నాడు.. ఇదే

# పశ్చిమ బెంగాల్‌లో ఎంబీబీఎస్ స్టూడెంట్ అత్యాచారం కేసు

**పశ్చిమ బెంగాల్ :** పశ్చిమ బెంగాల్ లో ఎమ్‌బీబీఎస్ విద్యార్థిని అత్యాచారానికి గురైన ఘటన ప్రస్తుతం రాష్ట్రంలో సంచలనం రేకెత్తిస్తోంది. ఈ కేసుపై స్పందిస్తూ సీఎం మమతాబెనర్జీ చేసిన వ్యాఖ్యలు మరింత వివాదాస్పదంగా మారాయి. ప్రైవేటు కాలేజీ విద్యార్థిని అర్ధరాత్రి వేళ క్యాంపస్ వదిలి ఎలా బయటకు రాగలిగారని ప్రశ్నించారు . విద్యార్థుల భద్రతా వ్యవహారాల బాధ్యత యాజమాన్యాలదే అని అన్నారు. అయితే, బాధితురాలిపై రాత్రి 8 గంటల సమయంలో అఘాయిత్యం జరిగినట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది.తన కూతురు రాత్రి 8 గంటల సమయంలో బయటకు వెళ్లిందని బాధితురాలి తండ్రి ఫిర్యాదు చేసినట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఆ సమయంలోనే ఈ దారుణం జరిగి ఒదని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌లో కూడా ఇదే విషయాన్ని నమోదు చేసినట్టు తెలిసింది.ఈ నేపథ్యంలో ముఖ్య మంత్రిపై ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి. సీఎం అసత్యాలు పలు కుతున్నారని బీజేపీ ఎమ్మెల్యే అగ్నిమిత్ర పాల్ మండిపడ్డారు. 'అఫ్ఘానిస్థాన్ వలెనే పశ్చిమ బెంగాల్‌లో కూడా మమతా బెనర్జీ సారథ్యంలో తాలిబాన్ల తరహా పాలన సాగుతోంది. రాష్ట్రంలో అర్ధరాత్రి మహిళలు



బయటకు వెళ్లరని ముఖ్యమంత్రి అంటున్నారు. అంటే..రాత్రి బయటకు వెళితే దారుణాలు జరుగుతాయని సీఎం చెప్పదలుచుకున్నారా?' అని ప్రశ్నించారు.సీపీఎం రాష్ట్ర సెక్రెటరీ మొహమ్మద్ సలీమ్ కూడా సీఎం స్టేట్‌మెంట్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తాలిబాన్ల పాలన కొనసాగుతోందా అని ప్రశ్నించారు. 'ఆర్‌జీ కార్ కేసులో పోలీసులు విచారణను తప్పుదారి పట్టించారు. క్రిమినల్స్‌కు కొమ్ము కాశారు. అప్పుడు కూడా ఇలాగే మహిళలు అర్ధరాత్రి పని చేయకూడదని అన్నారు. రాజారామ్ మోహన్ రాయ, విద్యాసాగర్ వంటి సంఘ సంస్కర్తల ఉన్నతాశయాలకు ఇది విరుద్ధం. పురుషులు మహిళలు సమానమే. సీఎం ఎప్పుడూ మహిళల పైనే నెపం నెట్టే ప్రయత్నం చేస్తారు' అని అన్నారు.తన కామెంట్స్ వివాదాస్పదం కావడంతో సీఎం బెనర్జీ స్పందిస్తూ మీడియాపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తన వ్యాఖ్యలను మీడియా వక్రీకరించిందని అన్నారు. 'మీరు ఓ ప్రశ్న అడుగుతారు. నేను సమాధానం చెబుతాను. మీరు దాన్ని వక్రీకరిస్తారు. ఇలాంటి రాజకీయాలు చేయకండి' అని చెప్పారు.

# పీఎంవో ఆఫీసుకు చేరిన ఫిర్యాదు ఎయిమ్స్ సర్జన్‌పై సస్పెన్షన్



**న్యూఢిల్లీ:** ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో కార్డియో థోరాసిక్ అండ్ వాస్కులర్ సర్జరీ శాఖ అధిపతిగా పనిచేస్తున్న డాక్టర్ ఏకే బిసోయిని సస్పెండ్ చేశారు. తనను వేధిస్తున్నట్లు ఓ మహిళా నర్సింగ్ ఆఫీసర్ ఫిర్యాదు చేయడంతో ఈ చర్య తీసుకున్నారు. ఎయిమ్స్‌కు చెందిన నర్సుల సంఘం పీఎంవోకు పదేపదే ఫిర్యాదులు చేయడంతో ఈ చర్యకు పాల్పడ్డారు. లైంగికంగా వేస్తున్నాడని, నీచమైన భాషను వాడుతున్నాడని, పని ప్రదేశంలో బెదిరింపులకు పాల్పడుతున్నట్లు కార్డియో అధిపతిపై నర్సులు ఫిర్యాదు చేశారు.ఏకే బిసోయిని సస్పెండ్ చేయడంతో ఆ బాధ్యతలను సీటీవీఎస్ డిపార్ట్‌మెంట్ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ వీ దేవగౌరవ్‌కు అప్పగించారు. ఈ నేపథ్యంలో ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం శ్రీనివాస్ ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబర్ 30వ తేదీన ఫిర్యాదు లేఖ అందినట్లు ఎయిమ్స్ డైరెక్టర్ తెలిపారు. ఆ తర్వాత అక్టోబర్ 9వ తేదీన నర్సుల యూనియన్ పీఎంవోకు ఫిర్యాదు చేసింది. పని ప్రదేశంలో వేధింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. తనపై ఫిర్యాదు చేసేవాళ్లను బెదిరించేలా ఆ డాక్టర్ వ్యవహరించినట్లు నర్సులు వెల్లడించారు.లైంగిక వేధింపులకు పాల్పడడమే కాకుండా దుర్భాషలాడేవారన్నారు. ప్రస్తుతం ఈ కేసులో దర్యాప్తు ఇంకా కొనసాగుతున్నది. ఇంటర్నల్ కంప్లెయింట్స్ కమిటీకి ఆ ఫిర్యాదును రిఫర్ చేయనున్నారు. గతంలో కూడా డాక్టర్ ఏకే బిసోయిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. 2009లో కేంద్ర ఆరోగ్యశాఖ ఆయన్ను సస్పెండ్ చేసింది. అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. 2019లో కూడా వేధింపు ఫిర్యాదులు ఉన్నాయి.

# రాహుల్ ఓటు చోరీ వ్యాఖ్యలపై పిల్‌ను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ:** ఎన్నికల జాబితాలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయంటూ లోక్‌సభలో కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవల పలు సందర్భాల్లో ఆరోపించారు. ఆయన ఆరోపణలపై విచారణకు మాజీ జడ్జి సారథ్యంలో ప్రత్యేక విచారణ బృందంఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు సోమవారంనాడు తోసిపుచ్చింది. ఈ అంశంపై ఎన్నికల కమిషన్ ఆశ్రయించాలని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం పిటిషనర్‌కు సూచించింది.'పిటిషనర్ తరఫు న్యాయవాది వాదన విన్నాం. ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం కింద దాఖలైన ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టేందుకు నిరాకరిస్తున్నాం. కావాలనుకుంటే ఈసీఐను పిటిషనర్ ఆశ్రయించవచ్చు' అని ధర్మాసనం పేర్కొంది. బెంగళూరు సెంట్రల్, ఇతర నియోజకవర్గాల్లో ఎన్నికల జాబితా అవకతవకలపై ఆగస్టు 7న రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను



ఉటంకిస్తూ న్యాయవాది, కాంగ్రెస్ సభ్యుడు రోహిత్ పాండే ఈ పిటిషన్ వేశారు. ఎన్నికల జాబితా సన్నాహకాలు, నిర్వహణ, పబ్లికేషన్ విషయాల్లో ఈసీ పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించేందుకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోర్టును ఆయన కోరారు. అర్థవంతమైన వెరిఫికేషన్, ఆడిట్, పబ్లిక్ స్క్రూటినీకి వీలుగా మెషీన్-రీడబుల్ ఫార్మెట్‌లో ఎన్నికల జాబితాను పబ్లిష్ చేయాలని కూడా కోరారు.కాగా, కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ పదేపదే విమర్శలు గుప్పిస్తూ వచ్చారు. కొందరు పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం చేకూర్చేందుకే ప్రజల ఓటు హక్కును దొంగిలించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాల్లో ఓట్ల చోరీ విషయంలో బీజేపీ విజయవంతమైందని, అయితే బీహార్‌లో మాత్రం ఓట్ల చోరీ జరగనీయమన్నారు. అయితే, ఈ ఆరోపణలను బీజేపీ నేతలతో పాటు ఎన్నికల కమిషన్ అధికారులు తోసిపుచ్చారు. రాహుల్ తన ఆరోపణలను తగిన ఆధారాలు చూపిస్తూ అఫిడవిట్‌తో ముందుకు రావాలని ఈసీ సూచించింది.

# యోగి ఆదిత్యనాథ్ చొరబాటుదారుడు ఆయనను ఉత్తరాఖండ్‌కు పంపండి



**లక్నో:** సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) చీఫ్ అఖిలేష్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను చొరబాటుదారుడని ఆరోపించారు. ఉత్తరాఖండ్ నుంచి వచ్చిన ఆయనను అక్కడకు పంపాలని అన్నారు. ఆదివారం రామ్ మనోహర్ లోహియా వర్ధంతి సందర్భంగా లక్నోలోని లోహియా పార్క్‌ను అఖిలేష్ యాదవ్ సందర్శించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. కొన్ని రాజకీయ పార్టీలు చొరబాటుదారులను ఓటు బ్యాంకుగా పరిగణిస్తున్నాయన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు.కాగా, వలసదారులకు సంబంధించి బీజేపీ వద్ద నకిలీ గణాంకాలున్నాయని అఖిలేష్ యాదవ్ విమర్శించారు. 'కొందరు వ్యక్తులు వలసల గణాంకాలు ఇస్తున్నారు. మనకు కూడా యూపీలో చొరబాటుదారులు ఉన్నారు. ముఖ్యమంత్రి (ఆదిత్యనాథ్) ఉత్తరాఖండ్‌కు చెందినవారు. మేం ఆయనను ఉత్తరాఖండ్‌కు పంపాలనుకుంటున్నాం. బీజేపీలో చొరబాటుదారులు ఉన్నారా లేదా చెప్పండి మరి?' అని అన్నారు.మరోవైపు సీఎం యోగి ఆదిత్యనాథ్ బీజేపీ సభ్యుడు కాదని అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. 'ఆయన (ఆదిత్యనాథ్) చొరబాటుదారుడే కాదు. సైద్ధాంతిక కోణంలో కూడా చొరబాటుదారుడు. ఆయన బీజేపీ సభ్యుడు కాదు. మరొక (పార్టీ) సభ్యుడు. కాబట్టి, ఈ చొరబాటుదారులను ఎప్పుడు తొలగిస్తారు?' అని ప్రశ్నించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# రాజకీయ కక్షతోనే కేసు బీజేపీపై పోరాటం ఆగదు

**న్యూఢిల్లీ:** ఐఆర్‌సీటీసీ కేసులో లాలూ ప్రసాద్ యాదవ్ పైన, తన తల్లి రబ్రీదేవి, తనపైన ఢిల్లీ రౌస్ ఎవెన్యూ కోర్టు అభియోగాలు దాఖలు చేయడంపై రాష్ట్రీయ జనతాదళ్ నేత తేజస్వి యాదవ్ స్పందించారు. ఈ కేసుపై తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు.రాజకీయ ప్రతీకారంతో పెట్టిన కేసు ఇదని, లాలూ ప్రసాద్ యాదవ్ చరిత్ర సృష్టించిన రైల్వే మంత్రి అని, ఈ నిజం బీహార్ ప్రజలకే కాకుండా యావత్ దేశానికి తెలుసునని సోమవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ తేజస్వి చెప్పారు. 'ఈ కేసుపై పోరాడతాం. ఎన్నికలు దగ్గర పడినప్పుడు కేసును తెరపైకి తెస్తారనే విషయాన్ని మొదట్నించి నేను చెబుతూనే ఉన్నాను. కోర్టు తీర్పును గౌరవిస్తున్నాను. దీనిపై మేము పోరాడతాం. బీహార్ ప్రజలు చాలా తెలివైనవారు, ఏం జరిగిందో వారందరికీ తెలుసు. ఇది కచ్చితంగా రాజకీయ కక్షే' అని అన్నారు.రైల్వేలకు రూ.90,000 కోట్ల లాభం చేకూర్చిన వ్యక్తి లాలూ అని, ప్రతి బడ్జెట్‌లోని రైల్వే టిక్కెట్ ధరలను తగ్గించారని, రైల్వే మంత్రిగా ఆయన చిరకాలం గుర్తుండిపోతారని అన్నారు. లాలూను స్టడీ



చేసేందుకు హార్వార్డ్ నుంచి విద్యార్థులు కూడా వస్తుంటారని, మేనేజిమెంట్ గురుగా ఆయనకు ఎంతో పేరుందని చెప్పారు. ఈ నిజం బీహార్ ప్రజలకే కాకుండా యావత్ దేశానికి తెలుసునని అన్నారు. తాను బతికున్నంత కాలం బీజేపీపై పోరాడుతూనే ఉంటానని తేజస్వి స్పష్టం చేశారు.ఐఆర్‌సీటీసీ హోటల్ అవినీతి కేసులో రైల్వే శాఖ మాజీ మంత్రి లాలూ యాదవ్, రబ్రీ దేవి, తేజస్వి తదితరులపై మోసం, నేరపూరిత కుట్ర తదితర అభియోగాలను ఢిల్లీ కోర్టు సోమవారంనాడు దాఖలు చేసింది. లాలూ రైల్వే మంత్రిగా ఉన్నప్పుడు రాంచీ, పూరీలో ఐఆర్‌సీటీసీ హోటల్స్‌కు టెండర్లలో అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలకు సంబంధించిన కేసు ఇది. ఈ కేసులో నిందితులు 14 మందిపై అభియోగాల నమోదుకు తగిన ఆధారాలున్నాయని కోర్టు తీర్పు సందర్భంగా పేర్కొంది. అయితే తాము ఎలాంటి తప్పిదాలు చేయలేదని, కేసును ఎదుర్కొంటామని లాలా తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు.

# మేం 15 అడిగితే 6 మాత్రమే ఇచ్చారు



**బీహార్ :** బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోలాహలం జోరందుకుంది. అధికార, ప్రతిపక్ష కూటమిలు సీట్ల షేరింగ్‌లో బిజీగా ఉన్నాయి. ఆదివారం ఎన్డీయే కూటమి సీట్ల షేరింగ్ ప్రక్రియను పూర్తిచేసింది. అందులో బీహార్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి జితన్‌రామ్ మాంఝీనేతృత్వంలోని హిందుస్థానీ అవామ్ మోర్చా పార్టీకి 6 స్థానాలు దక్కాయి.దీనిపై ఇవాళ జితన్ రామ్ మాంఝీ స్పందించారు. మొత్తం 243 సీట్లలో తాము 15 సీట్ల కోసం డిమాండ్ చేశామని, కానీ కూటమి 6 సీట్లు మాత్రమే ఇచ్చిందని అన్నారు. అయినా కూటమి నిర్ణయాన్ని తాము గౌరవిస్తున్నామని చెప్పారు. బీహార్ గొప్పగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఎన్డీయే కూటమిని మరింత బలోపేతం చేయడం కోసం తాము కృషి చేస్తామన్నారు. బీహార్‌లో మళ్లీ ఎన్డీయే కూటమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని జోస్యం చెప్పారు.కాగా బీహార్ అసెంబ్లీలోని మొత్తం 243 స్థానాలకుగాను ఎన్డేయే కూటమిలోని ప్రధాన పార్టీలైన బీజేపీ, జేడీయూ తలా 101 స్థానాల్లో బరిలో దిగుతున్నాయి. మిగిలిన 41 స్థానాల్లో చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్‌జనశక్తి పార్టీ 29 స్థానాల్లో పోటీచేయనుంది. మిగిలిన 12 స్థానాల్లో హిందుస్థానీ అవామ్ మోర్చా, రాష్ట్రీయ లోక్ మోర్చా పార్టీలు ఆరేసి స్థానాల్లో పోటీపడనున్నాయి.

# సీట్ల కేటాయింపుపై జితన్ రామ్ మాంఝీ మనస్తాపం

**పాట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో హిందుస్థానీ అవామ్ మోర్చా (సెక్యులర్)కు 6 సీట్లు కేటాయించడంపై ఆ పార్టీ సుప్రీం, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ స్పందించారు. తమ పార్టీకి కేవలం ఆరు సీట్లు కేటాయించడంతో మనస్తాపం చెందినట్టు చెప్పారు. అయితే ఎన్డీయే నిర్ణయాన్ని తాను వ్యతిరేకించడం లేదన్నారు. కేంద్రంలోనూ, బిహార్‌లోనూ అధికార కూటమిని పటిష్టం చేసేందుకు తమ కృషి కొనసాగుతుందని చెప్పారు.'ప్రధాన మంత్రి మోదీకి కృతజ్ఞతలు తెలియజేసుకు ఒటున్నాం. బిహార్‌కు ఎంతో చేశారు. సీట్ల షేరింగ్ విషయంలో నాయకత్వానికి మేము బాసటగా ఉంటాం. నాయకత్వం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నాం. ఎన్డీయే పటిష్టతకు కృషి చేస్తాం. బిహార్‌లో ప్రభుత్వాన్ని ఎన్డీయే ఏర్పాటు చేయనుంది' అని మాంఝీ చెప్పారు. తాము 15 సీట్లు అడిగినప్పటికీ కేవలం ఆరు సీట్లే ఇచ్చారని, దీనిపై మనస్తాపం చెందినప్పటికీ ఎన్డీయే నిర్ణయాన్ని వ్యతిరేకించడం



లేదని అన్నారు. దక్కిన సీట్లతోనే ముందుకు వెళ్తామని తెలిపారు. హెచ్ఏఎం (సెక్యులర్)తో పాటు సీట్ల షేరింగ్‌లో భాగంగా రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహ రాష్ట్రీయ లోక్ మోర్చా కు కూడా ఆరు సీట్లు దక్కాయి. రాష్ట్రంలో బిగ్ బ్రదర్ ఎవరనే ప్రసక్తి లేకుండా జేడీయూ, బీజేపీ చెరో 101 సీట్లలో పోటీ చేయనున్నాయి. ఈ రెండు పార్టీల తర్వాత కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ సారథ్యంలోని లోక్ జన్‌శక్తి పార్టీ (రామ్ విలాస్) ఎక్కువ లబ్ధి పొందింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన ఐదు స్థానాలను ఆ పార్టీ గెలుచుకోవడాన్ని దృష్టిలో ఉంచుకుని ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో 29 సీట్లు కేటాయించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రెండు విడతల్లో నవంబర్ 6,11 తేదీల్లో జరుగ నుండగా, నవంబర్ 14న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు..

# ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో ప్రసంగించనున్న ట్రంప్



**టెల్ అవివ్ :** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇజ్రాయిల్ చేరుకున్నారు. ఆయన జెరుసలాంలో ఉన్న ఇజ్రాయిలీ పార్లమెంట్ నీసెట్‌కు వెళ్తున్నారు. పార్లమెంట్‌ను ఉద్దేశించి ట్రంప్ ప్రసంగించనున్నారు. బెన్ గురియన్ విమానాశ్రయంలో ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యహూ ఆయనకు స్వాగతం పలికారు. ఇజ్రాయిల్, హమాస్ మధ్య యుద్ధం ముగిసినట్లు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొంత మంది బంధీలను హమాస్ రిలీజ్ చేసింది. అయితే ఆ బంధీల కుటుంబాలను ట్రంప్ కలుసుకోనున్నారు. దీని కోసం ఆయన గాజా వెళ్లనున్నట్లు తెలుస్తోంది. షర్మ్ ఎల్ షేక్‌లో జరగనున్న గాజా పీస్ సదస్సులో ట్రంప్ పాల్గొనున్నారు. ఈ సమావేశంలో సుమారు 20 మంది ప్రపంచ నేతలు పాల్గొనున్నారు. యూకే ప్రధాని కీర్ స్టార్మర్ కూడా ఆ సమావేశాలకు హాజరవుతున్నారు.తాజా సమాచారం ప్రకారం ఏడు మంది ఇజ్రాయిలీ బంధీలను గాజాలో రిలీజ్ చేశారు. వాళ్లంతా ఇజ్రాయిల్ చేరుకున్నట్లు తెలుస్తోంది. బంధీలు రిలీజైన విషయాన్ని ఐడీఎఫ్ కన్ఫర్మ్ చేసింది. ఇవాళ మొత్తం 20 మంది బంధీలను రిలీజ్ చేయాల్సి ఉంది. దక్షిణ గాజాలో ఆ బంధీలను స్వీకరించేందుకు రెడ్ క్రాస్ సిద్ధంగా ఉంది. 2023, అక్టోబర్ 7వ తేదీన దక్షిణ ఇజ్రాయిల్ నుంచి ఆ బంధీలను పట్టుకెళ్లారు. అప్పగింతలో భాగంగా ఇజ్రాయిల్ సుమారు 250 మంది పాలస్తీనా ఖైదీలను రిలీజ్ చేయనున్నది. మరో 1700 మందిని కూడా రిలీజ్ చేయనున్నారు.గాజాలో ప్రకటించిన విషయం తెలసిందే. అయితే ఇజ్రాయిల్, హమాస్ డీల్‌కు చెందిన కీలక అంశాలను ఇంకా వెల్లడించాల్సి ఉంది. టెల్ అవివ్ చేరుకున్న తర్వాత ట్రంప్ మీడియాతో మాట్లాడారు. గాజాకు వెళ్లకున్నా అక్కడి పరిస్థితులు తనకు బాగా తెలుసు అని, అయితే వెళ్తానని, కనీసం అక్కడ నా కాలు మోపాలనుకుంటున్నట్లు చెప్పారు. మరీ వేగంగా వెళ్లాల్సిన అవసరం లేదని, సరైన సమయంలో సరైన వేగంతో వెళ్లాలని, అప్పుడే సమస్యలు తీరుతాయన్నారు.

# ఐఆర్‌సీటీసీ హోటల్స్ టెండర్స్ కేసు ఎన్నికల వేళ లాలూ కుటుంబానికి భారీ షాక్

**బిహార్ :**బిహాంఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో ఆర్జేడీ పార్టీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, ఇతర కుటుంబ సభ్యులకు గట్టి షాక్ తగిలింది. ఐఆర్‌సీటీసీ హోటల్ టెండర్స్ కేసులో లాలూతో పాటు ఆయన సతీమణి రబ్రీదేవి, కుమారుడు తేజస్వీ యాదవ్‌పై ఢిల్లీ కోర్టు అభియోగాలు దాఖలు చేసింది. మోసం, నేర పూరిత కుట్ర తదితర అభియోగాలను మోపింది 2004-09 మధ్య లాలూ ప్రసాద్ యాదవ్ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో ఈ స్కామ్ బయటపడింది. ఐఆర్‌సీటీసీ హోటల్స్‌ల నిర్వహణకు సంబంధించిన కాంట్రాక్ట్‌ల కేటాయింపులో అవినీతి జరిగిందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. అప్పట్లో ఐఆర్‌సీటీసీకి చెందిన బీఎన్ఆర్ రాంచీ, బీఎన్ఆర్ పూరీ హోటల్స్ నిర్వహణ కాంట్రాక్ట్‌ను సుజాతా హోటల్‌కు ఇచ్చారు. అయితే, ఈ కాంట్రాక్ట్ కేటాయింపు తరువాత తాలూకు మూడు ఎకరాల విలువైన స్థలం ఓ బినామీ కంపెనీ ద్వారా లభించిందని సీబీఐ ఆరోపించింది. ఈ



మేరకు 2017లో లాలూతో పాటు ఆయన కుటుంబసభ్యులపై ఎఫ్ఐఆర్ దాఖలు చేసిందినిందితులపై అభియోగాలు దాఖలు చేసేందుకు తగిన ఆధారాలు ఉన్నాయని సీబీఐ తాజాగా కోర్టుకు తెలిపింది. అయితే, లాలూ తరఫు న్యాయవాది మాత్రం ఈ వాదనలను తోసిపుచ్చారు. పారదర్శక రీతిలో కాంట్రాక్ట్‌ల కేటాయింపులు జరిగాయని అన్నారు.అయితే, కోర్టు మాత్రం సీబీఐ వాదనలతో ఏకీభవించింది. ఈ కేసులో కుట్ర కోణం ఉన్నట్టు ప్రాథమిక ఆధారాలను బట్టి అర్థమవుతోందని పేర్కొంది. భూమి పొందినందుకు ప్రతిగా అధికార దుర్వినియోగం, టెండర్ల ప్రక్రియను ప్రభావితం చేసే ప్రయత్నం జరిగినట్టు వెల్లడించింది. బిహార్‌లో వచ్చే నెల 6, 11 తేదీల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. దీంతో, అక్కడ ప్రచార పర్వం ఊపందుకుంది. ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ భారీ స్థాయిలో ప్రచారం నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో లాలూకు స్పీడుకు బ్రేకు లేసేలా కోర్టు తీర్పు వెలువడటం ప్రాధాన్యత సంతరించుకుంది.

# సిక్సర్‌తో సెంచరీ పూర్తి చేసిన ఓపెనర్

వెస్టిండీస్ ఓపెనర్ జాన్ క్యాంప్‌బెల్ టీమిండియాపై అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. ఢిల్లీ టెస్ట్ మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించి జట్టుకు భారీ ఊరటనిచ్చాడు. 173 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో తన సెంచరీని పూర్తి చేసిన క్యాంప్‌బెల్.. ఆ మైలురాయిని సిక్సర్ కొట్టి అందుకోవడం విశేషం. ఈ సెంచరీ వెస్టిండీస్‌కు చాలా కీలకం. ఎందుకంటే, తొలి ఇన్నింగ్స్‌లో తక్కువ స్కోర్‌కే ఆలౌట్ అయిన విండీస్.. ఇన్నింగ్స్ ఓటమి ప్రమాదం నుంచి తప్పించుకోవడానికి ఈ సెంచరీ బాగా ఉపయోగపడింది. 50వ ఇన్నింగ్స్‌లో తొలి టెస్ట్ సెంచరీజాన్ క్యాంప్‌బెల్‌కు తన టెస్ట్ కెరీర్‌లో తొలి సెంచరీ కోసం చాలా కాలం వేచి ఉండాల్సి వచ్చింది. ఇందుకోసం అతను ఏకంగా 6 సంవత్సరాలు, 25 టెస్ట్ ఎదురుచూశాడు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో అతను మూడు సార్లు హాఫ్ సెంచరీలు సాధించినా, వాటిని సెంచరీగా మలచలేకపోయాడు. కానీ, భారత గడ్డపై రెండోసారి ఆడుతూ ఈ అరుదైన ఘనతను సాధించాడు. అంతకుముందు 2019లో లక్నోలో ఆఫ్ఘనిస్థాన్‌పై ఆడిన టెస్ట్‌లో అతని అత్యధిక స్కోరు 55 పరుగులు. ఢిల్లీ టెస్ట్ సెంచరీ కంటే ముందు అతని బెస్ట్ టెస్ట్ స్కోరు 68 పరుగులు మాత్రమే. జాన్ క్యాంప్‌బెల్ ఢిల్లీ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ మాత్రమే కాదు, తన సహచర బ్యాటర్ షే హోప్?తో కలిసి భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ ఇద్దరూ



మూడో వికెట్‌కు ఏకంగా 295 బంతుల్లో 177 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించారు. ఈ కీలకమైన, భారీ భాగస్వామ్యం కారణంగానే ఇన్నింగ్స్ ఓటమి ప్రమాదం అంచున ఉన్న వెస్టిండీస్ జట్టు ఆ ప్రమాదం నుంచి సులభంగా బయటపడగలిగింది. వారి ప్రదర్శన వెస్టిండీస్‌ను పోటీలో నిలబెట్టింది. సెంచరీ తర్వాత అవుట్ అయిన క్యాంప్‌బెల్జాన్ క్యాంప్‌బెల్ 199 బంతుల్లో 115 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. రవీంద్ర జడేజా బౌలింగ్‌లో అతను ఔట్ కావడంతో, వెస్టిండీస్ మూడో వికెట్ కోల్పోయింది. టెస్ట్ క్రికెట్‌లో ఇది క్యాంప్‌బెల్‌కు మొదటి సెంచరీ అయినప్పటికీ, అతని అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌లో ఇది రెండో సెంచరీ. అంతకుముందు వన్డే ఫార్మాట్‌లో అతను స్కాట్లాండ్‌పై సెంచరీ నమోదు చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 10 పరుగులకే వెనుదిరిగిన క్యాంప్‌బెల్.. రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతంగా ఆడి జట్టుకు కీలకమైన ఆధిక్యాన్ని అందించడంలో సహాయపడ్డాడు.

# పెరిగిన పసిడి ధరతో అమెరికా అప్పు ఉఫ్

ప్రపంచ మార్కెట్‌లో ఇటీవల బంగారం ధర అనూహ్యంగా పెరిగిపోయింది. ఇలా రికార్డు స్థాయిలో పెరగడం ఒక అడ్డంకి ప్రణాళికా? లేదా అమెరికా రుణ సంక్షోభాన్ని అధిగమించడానికి ఒక రహస్య నాటకమా అన్న షాడో థియరీ ప్రచారంలో ఉంది. ప్రస్తుత మార్కెట్ ధరతో లెక్క కడితే అమెరికాలో బంగారం పుస్తక విలువ 11 బిలియన్ డాలర్ల నుంచి ఒక ట్రిలియన్ డాలర్‌కు పెరుగుతుంది. ఈ పెరుగుదలతో అమెరికా సులభంగా తన అప్పులు తీర్చేయవచ్చు. దీంతో ఆ దేశానికి ఇప్పుడు కొత్త అప్పులు చేయాల్సిన అవసరం లేకుండా, ఆస్తుల అమ్మకాలు జరపకుండా ఆకస్మిక లాభం చేకూరుతుందని ఆర్థికవేత్తలు అంటున్నారు. లింక్డ్ ఇన్‌లో వచ్చిన ఒక పోస్ట్ ప్రకారం 1970 నుంచి చూస్తే బంగారం రాబడి 649 రెట్లు ఉంది. ఈ లోహం ఇటీవలి పెరుగుదలకు నిజమైన కారణమేమిటనే లోతైన చర్చకు దారి తీసింది. పెరుగుతున్న రుణాన్ని భర్తీ చేయడానికి అమెరికా తన బంగారు నిల్వలను తిరిగి అంచనా వేయడానికి సిద్ధమవుతుండవచ్చు అన్న సిద్ధాంతం ప్రచారంలో ఉంది. అమెరికా ఇప్పటికీ తన బంగారాన్ని ఫెడరల్ రిజర్వ్ పుస్తకాలలో 1970లో నిర్ణయించిన ఔన్స్‌కు కేవలం 42.22 డాలర్ల



ప్రకారం (ప్రస్తుతం 3,000 డాలర్లు) మాత్రమే నమోదు చేసిందని సీనియర్ సలహాదారు ఆసిన్ గుప్తా తెలిపారు. అయితే బంగారం 10 రెట్లు పెరిగిన ప్రకారం లెక్క వేసినా అమెరికా ట్రిలియన్ డాలర్ల రుణాన్ని తుడిచిపెట్టేస్తుందని ఆశిష్ యూ అనే మరో ఆర్థిక నిపుణుడు తెలిపాడు. అయితే ఇది డాలర్ పతనానికి దారి తీస్తుందని, ద్రవ్యోల్బణం ఆకాశాన్ని అంటుతుందని హెచ్చరించారు. ఈ వాదనను మరో ఆర్థిక వేత్త సేనుగుప్తా ఖండించారు. బంగారం బలపడితే డాలర్ కూడా బలంగా ఉంటుందని ఆయన అన్నారు

# అండర్-19 హీరో వైభవ్ సూర్యవంశీకి బంపర్ ఆఫర్

భారత అండర్-19 క్రికెట్ జట్టుకు ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా పర్యటనలలో విజయాన్ని అందించడంలో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ కీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు వైభవ్‌ను బీహార్ రంజీ జట్టులోకి సెలక్ట్ చేయడమే కాక, ఏకంగా వైస్ కెప్టెన్ బాధ్యతలను అప్పగించారు. మరోవైపు, తన అరంగేట్రం మ్యాచ్‌లోనే ట్రిపుల్ సెంచరీ కొట్టి చరిత్ర సృష్టించిన సాకిబుల్ గనిని జట్టుకు కెప్టెన్‌గా నియమించారు. అండర్-19 స్థాయిలో మంచి ప్రదర్శన కనబరిచిన వైభవ్ సూర్యవంశీకి బీహార్ రంజీ జట్టులో వైస్ కెప్టెన్సీ లభించడం పెద్ద బాధ్యత. అయితే, వైభవ్ ఫస్ట్ క్లాస్ క్రికెట్ గణాంకాలను పరిశీలిస్తే.. ఈ నిర్ణయం కొందరికి ఆశ్చర్యం కలిగించవచ్చు. ఎందుకంటే లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ అయిన వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు బీహార్ తరఫున కేవలం 5 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. ఆ 10 ఇన్నింగ్స్‌లలో 158 బంతులు ఎదుర్కొని కేవలం 100 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో 18 ఫోర్లు, 1 సిక్సర్ ఉన్నాయి. కేవలం 100 పరుగులు చేసినప్పటికీ, అతని అండర్-19 అనుభవం, కెప్టెన్సీ లక్షణాలను గుర్తించి, తొలిసారిగా వైస్ కెప్టెన్ బాధ్యతలను అప్పగించారు. వైభవ్ తన ఆరో ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ను ఉప-కెప్టెన్‌గా ఆడనున్నాడు. బీహార్ రంజీ జట్టుకు కెప్టెన్‌గా నియమితులైన సాకిబుల్ గని అరుదైన రికార్డును సొంతం చేసుకున్న ఆటగాడు.



సాకిబుల్ గని 2022లో బీహార్ తరఫున ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. తన మొదటి మ్యాచ్‌లోనే ట్రిపుల్ సెంచరీ (341 పరుగులు) చేసి చరిత్ర సృష్టించాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్ చరిత్రలో డెబ్యూ మ్యాచ్‌లోనే ట్రిపుల్ సెంచరీ సాధించిన మొట్టమొదటి ఆటగాడిగా సాకిబుల్ గని రికార్డు సృష్టించాడు. తన అద్భుతమైన ప్రదర్శన, నిలకడ కారణంగా ఇప్పుడు జట్టు కెప్టెన్సీ బాధ్యతలను స్వీకరించాడు. రంజీ ట్రోఫీ 2025లో బీహార్ తన ప్రయాణాన్ని అక్టోబర్ 15 నుంచి ప్రారంభించనుంది. బీహార్‌కు తొలి మ్యాచ్ అరుణాచల్ ప్రదేశ్‌తో జరగనుంది. ఈ మ్యాచ్ పాట్నాలోని మొయిన్-ఉల్-హక్ స్టేడియంలో జరుగుతుంది. ఆ తర్వాత అక్టోబర్ 25 నుంచి మణిపూర్ జట్టును ఎదుర్కొనేందుకు బీహార్ జట్టు నాడియాడ్?కు వెళ్లనుంది. ఈ రెండు మ్యాచ్‌లు ప్లేట్ గ్రూప్?లో భాగంగా జరగనున్నాయి.

# కొనుగోళ్ల జోష్ కొనసాగవచ్చు

మార్కెట్ ట్రెండ్‌ను గమనిస్తే.. ఈ వారం కూడా దేశీయ స్టాక్ మార్కెట్లకు మదుపరుల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించే అవకాశాలే ఉన్నట్టు కనిపిస్తున్నది. అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం సూచీలు ఆకర్షణీయ లాభాలనే అందుకున్నాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,293.65 పాయింట్లు పుంజుకొని 82,500.82 వద్ద ముగిసింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 391.10 పాయింట్లు ఎగబాకి 25,285.35 దగ్గర స్థిరపడింది. ఈ నేపథ్యంలో ఈ వారం కూడా మదుపరులలో కొనుగోళ్ల ఉత్సాహం కొనసాగవచ్చనే మెజారిటీ నిపుణులు చెప్తున్నారు. పైగా ఈ దీపావళితో మార్కెట్లకు కొత్త సంవత్సరం మొదలుకానున్నది. ఇప్పటికైతే ఈ ఏడాది సెన్సెక్స్ 4,400 పాయింట్లదాకా, నిఫ్టీ 1,400 పాయింట్లకుపైగా పెరిగాయి. ఈ క్రమంలో చివరి వారం పెట్టుబడులతోనే నూతన ఏడాదికి ఇన్వెస్టర్లు స్వాగతం పలుకుతారన్న అంచనాలైతే ఉన్నాయి. ఇవే నిజమైతే బుల్ రన్ ఉంటుంది. పండుగ సీజన్ షేర్లు ఆకర్షణీయంగా ఉండవచ్చు. ఇక ఎప్పట్లాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలు ముఖ్యమే. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ ప్రతీకార సుంకాలకు పదును పెడుతుండటంతో గ్లోబల్ మార్కెట్లలో అలజడులకు దారితీయవచ్చు. ఇదే జరిగితే మార్కెట్లు



నష్టాల్లో, బంగారం-వెండి ధరలు విజృంభించడం ఖాయమనే అభిప్రాయాలే ఉన్నాయి. ఇప్పటికే ఆల్‌టైమ్ హైల్లో ఈ మెటల్ ప్రైస్‌లున్నది తెలిసిందే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 24,800 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 24,600 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 25,500-25,700 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు. గమనిక. స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

# ఫాలో ఆన్‌లో కరీబియన్ల అనూహ్య పోరాటం

న్యూఢిల్లీ: ఊదేస్తామనుకొన్న భారత్‌కు.. ఫాలో ఆన్ ఆడుతున్న వెస్టిండీస్ కౌంటర్ అటాక్‌తో ఎదురు నిలిచింది. జాన్ క్యాంప్‌బెల్ (87 బ్యాటింగ్), షాయ్ హోప్ (66 బ్యాటింగ్) అర్ధ శతకాలతో ఆదుకోవడంతో.. విండీస్ ఆటను నాలుగో రోజుకు తీసుకెళ్లింది. 97 పరుగుల వెనుకంజలో ఉన్న కరీబియన్లు టీమిండియా ఇన్నింగ్స్ విజయాన్ని అడ్డుకొనే ప్రయత్నం చేస్తున్నారు. 270 పరుగుల లోటుతో ఫాలో ఆన్‌లో పడిన విండీస్.. ఆదివారం ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 173/2 స్కోరు చేసింది. చేతిలో ఇంకా 8 వికెట్లు ఉండడంతో.. భారత్‌కు లక్ష్యాన్ని నిర్దేశించే దిశగా సాగుతోంది. ఓపెనర్ తేజ్‌నరైన్ చందర్‌పాల్ (10)ను సిరాజ్ పెవిలియన్ చేర్చగా.. అలిక్ అథనజె (7)ను సుందర్ బౌల్డ్ చేశాడు. అయితే, మరో ఓపెనర్ క్యాంప్‌బెల్, హోప్ మూడో వికెట్‌కు 138 పరుగుల అజేయ భాగస్వామ్యంతో ఎదురుదాడి చేశారు. ఈ క్రమ ంలో విండీస్ తరఫున ఈ ఏడాది అత్యధిక భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. అంతకు ముందు ఓవర్‌నైట్ స్కోరు 140/4తో తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన విండీస్ 248 పరుగులకు కుప్పకూలింది. షాయ్ హోప్ (36), అండర్సన్ ఫిలిప్స్ (24 నాటౌట్), కేరీ పియర్రీ (23) కొంతసేపు క్రీజులో నిలిచారు. కుల్దీప్ ఐదు, జడేజా మూడు వికెట్లు పడగొట్టారు. అయితే, టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగకుండా వెస్టిండీసను ఫాలో ఆన్ ఆడించింది. తొలి ఇన్నింగ్స్‌ను భారత్ 518/5 వద్ద డిక్లేర్ చేసింది. భారత్ తొలి ఇన్నింగ్స్: 134.2 ఓవర్లలో 518/5 డిక్లేర్. వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్: క్యాంప్‌బెల్ (సి) సుదర్శన్ (బి) జడేజా 10, చందర్‌పాల్ (సి) రాహుల్ (బి) జడేజా 34, అథనజె (సి) జడేజా (బి) కుల్దీప్ 41, హోప్ (బి) కుల్దీప్ 36, చేజ్ (సి అండ్ బి) జడేజా 0, టెవిన్ ఇమ్లాచ్ (ఎల్బీ) కుల్దీప్ 21, గ్రీవ్స్ (ఎల్బీ) కుల్దీప్ 17, కరీ పైర్రీ 23, వారికన్ (బి) సిరాజ్ 1, ఫిలిప్స్ (నాటౌట్) 24, జేడెన్ సీల్స్ (ఎల్బీ) కుల్దీప్ 13బీ ఎక్స్ట్రాలు: 28బీ మొత్తం: 81.5 ఓవర్లలో 248 ఆలౌట్‌బీ



వికెట్ల పతనం: 1-21, 2-87, 3-106, 4-107, 5-156, 6-163, 7-174, 8-175, 9-221, 10-248బీ బౌలింగ్: బుమ్రా 14-4-40-1, సిరాజ్ 9-2-16-1, జడేజా 19-5-46-3, కుల్దీప్ యాదవ్ 26.5-4-82-5, సుందర్ 13-2-41-0. వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్: క్యాంప్‌బెల్ (బ్యాటింగ్) 87, చందర్‌పాల్ (సి) గిల్ (బి) సిరాజ్ 10, అథనజె (బి) సుందర్ 7, హోప్ (బ్యాటింగ్) 66బీ ఎక్స్ట్రాలు: 3బీ మొత్తం: 49 ఓవర్లలో 173/2బీ వికెట్ల పతనం: 1-17, 2-35బీ బౌలింగ్: సిరాజ్ 6-2-10-1, జడేజా 14-3-52-0, సుందర్ 13-3-44-1, కుల్దీప్ 11-0-53-0, బుమ్రా 4-2-9-0, జైస్వాల్ 1-0-3-0. చేజ్-హోల్డర్ తర్వాత భారత్‌తో టెస్ట్‌లో ఒక పూర్తి సెషన్ బ్యాటింగ్ చేసిన జంటగా క్యాంప్‌బెల్-హోప్. 2016లో కింగ్‌స్టన్‌లో జరిగిన టెస్ట్‌లో ఐదో రోజు ఆఖరి సెషన్‌లో 19 ఓవర్లపాటు క్రీజులో నిలిచిన ఛేజ్-హోల్డర్ విండీసను డ్రాతో గట్టెక్కించారు. భారత పర్యటనలో గత మూడు ద్వైపాక్షిక సిరీస్‌ల్లో.. ఆడిన ఆరు టెస్ట్‌ల్లో ఒక మ్యాచ్‌ను వెస్టిండీస్ నాలుగో రోజుకు తీసుకెళ్లడం ఇదే తొలిసారి. లిప్‌బామ్‌ఫ్రెండ్లీ గొడవ.. ఎటువంటి మ్యాచ్ ఒత్తిడీ లేకపోవడంతో ఫీల్డింగ్ చేస్తున్న భారత ఆటగాళ్లు ఎంతో సరదాగా కనిపించారు. జడేజా జోకులు పేలుస్తుంటే.. కుల్దీప్ వికెట్ పడగొట్టినప్పడల్లా జైస్వాల్.. గిల్‌తో సంబరాలు చేసుకొన్నాడు. స్లిప్స్‌లో ఫీల్డింగ్ చేస్తున్న రాహుల్.. జేబులోంచి లిప్‌బామ్ తీసుకొని రాసుకొన్నాడు. కొంచెం ఆవలగా నిలబడిన గిల్.. రాహుల్ వద్దకు వచ్చి ఏదో అనడంతో రాహుల్ కూడా సరదాగా తిరిగి కౌంటర్ ఇచ్చాడు. ఆ తర్వాత ఇద్దరూ నవ్వున్నారు. దృష్టిలో పడడంతో.. నెట్‌లో వైరల్ అయింది. జేడెన్ సీల్స్‌కుజరిమానా క్రమశిక్షణను ఉల్లంఘించిన విండీస్ పేసర్ సీల్స్ మ్యాచ్ ఫీజులో 25 శాతం కోతతోపాటు ఓ డిమెరిట్ పాయింట్‌ను అతడి ఖాతాలో చేర్చారు. భారత తొలి ఇన్నింగ్స్ 29వ ఓవర్‌లో తన బౌలింగ్‌లోనే బంతిని ఆపిన సీల్స్.. బ్యాటర్ జైస్వాల్ వైపు విసిరేశాడు. అయితే, బంతి జైస్వాల్ ప్యాడ్‌లకు బలంగా తాకింది. దీంతో ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్‌లో ఆర్టికల్ 2.9 కింద అతడిపై మ్యాచ్ రెఫరీ చర్యలు తీసుకొన్నాడు.

# ఆర్బీఐ సంచలన నిర్ణయం ఈ బ్యాంకులో కేవలం రూ.10 వేల కంటే ఎక్కువ విత్‌డ్రా చేసుకోలేరు

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) దేశంలోని అన్ని రాష్ట్రాల్లో అన్ని బ్యాంకులపై నిఘా ఉంచుతుంది. ఎందుకంటే నిబంధనలు పాటించని బ్యాంకులపై ఆర్బీఐ భారీ జరిమానా విధిస్తుంటుంది. ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో కూడా బ్యాంకులపై కొరడా ఝులిపించింది. ఇప్పుడు హిమాచల్ ప్రదేశ్‌లోని సోలన్‌లో ఉన్న ది భగత్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్‌పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కఠినమైన నియంత్రణ ఆంక్షలు విధించింది. కేంద్ర బ్యాంకు ఆదేశాల ప్రకారం, బ్యాంకు ఇకపై కొత్త డిపాజిట్లను స్వీకరించదు లేదా కొత్త రుణాలను జారీ చేయదు. అదనంగా బ్యాంకు బాధ్యతలు తిరిగి చెల్లించకుండా నిలిపివేసింది. ఆర్‌బిఐ మార్గదర్శకాలు ఏమిటి? ముందస్తు అనుమతి లేకుండా బ్యాంకు కొత్త రుణాలు ఇవ్వరాదని, కొత్త డిపాజిట్లను అంగీకరించరాదని లేదా దాని ఆర్థిక బాధ్యతలను నెరవేర్చరాదని %=దీ×% పేర్కొంది. ఇటీవలి తనిఖీలో తీవ్రమైన ఆర్థిక అవకతవకలు వెల్లడైన తర్వాత ఈ చర్య తీసుకుంది. పిటిఐ నివేదిక ప్రకారం, బ్యాంకు ప్రస్తుత ద్రవ్యత స్థితిని దృష్టిలో ఉంచుకుని ఆర్‌బిఐ కస్టమర్లకు రూ.10,000 ఉపసం



హరణ పరిమితిని నిర్ణయించింది. అయితే, ఆర్‌బిఐ కస్టమర్ల ఖాతాల్లోని నిధులను వారి బకాయి ఉన్న రుణాలను తీర్చడానికి బ్యాంకును అనుమతించే సడలింపును అందించింది. బ్యాంకు డిపాజిటర్లు డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ పరిధిలోకి వస్తారని స్పష్టం చేసింది. ఈ ఏర్పాటు కింద ప్రతి డిపాజిటర్ గరిష్టంగా రూ.5 లక్షల బీమా మొత్తాన్ని పొందుతారు. ఇది వారి ఖాతా స్థితి, అర్హతల ఆధారంగా నిర్ణయించిందిఈ ఆంక్షలు బ్యాంకు లైసెన్స్ రద్దు చేయడం కాదని కేంద్ర బ్యాంకు స్పష్టం చేసింది. పరిమిత షరతులతో బ్యాంకు తన కార్యకలాపాలను కొనసాగించగలదు. ఆర్‌బిఐ తీసుకున్న ఈ చర్య లక్ష్యం బ్యాంకు ఆర్థిక స్థితిని స్థిరీకరించడం, డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడటం.

# అప్పుడు రూ. 11 వేలు ఇప్పుడు రూ. 15 కోట్లు

స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టే ఏ వ్యక్తి అయినా కూడా అసహనంతో ఉండకూడదు. ఓపిక, సహనం చాలా అవసరం. ఏప్రిల్ 1993లో షేర్లలో పెట్టుబడి పెట్టిన ఓ వ్యక్తి.. ఇప్పుడు కోటీశ్వరుడయ్యాడు. షేరుకు రూ.10 ఫేస్ వాల్యూతో 1993లో పబ్లిక్ లిస్టింగ్ అయింది (మద్రాస్ రబ్బరు ఫ్యాక్టరీ). గత 25 సంవత్సరాలలో పెట్టుబడిదారులకు 7,40,109 శాతానికి పైగా రాబడిని అందించింది. ఏప్రిల్ 27, 1993న, కంపెనీ షేరు రూ.11 వద్ద ముగిసింది. ఇక ఇప్పుడు గత ట్రేడింగ్ సెషన్‌లో ఈ కంపెనీ షేర్ రూ.1,55,510 వద్ద ముగిసింది. షేర్లు గత కొన్ని సంవత్సరాలుగా




పెట్టుబడిదారులకు భారీగా రాబడిని అందిస్తున్నాయి. లిస్టింగ్ సమయంలో ఓ వ్యక్తి చేతిలో 1000 షేర్లు.. అనగా అప్పటి రేటుతో రూ. 11 వేలు ఖర్చు పెట్టి తీసుకుంటే.. ఆ పెట్టుబడి ఇప్పుడు అక్షరాలా రూ. 15,50,00,000గా అవుతుంది. డేటా ప్రకారం, షేర్లు ఆల్‌టైంలో 8 వేలకుపైగా శాతం రాబడిని.. గడిచిన ఐదు సంవత్సరాలలో 168.06 శాతం రాబడిని అందించాయి. అలాగే గత ఒక సంవత్సరంలో 17.89 శాతం రాబడిని ఇవ్వడమే కాదు.. ఆరు నెలల్లోనూ పెట్టుబడిదారులకు 26.53 శాతం రాబడి అందించాయి. దీని బట్టి చూస్తే స్టాక్ మార్కెట్ పెట్టుబడులు.. షార్ట్ టర్మ్‌కు కాకుండా లాంగ్ టర్మ్‌కు చూసుకుంటే మంచిదని బిజినెస్ అనలిస్టులు అంటున్నారు.

